RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 86 పేజీలు: 08 బుధవారం10 సెప్టెంబర్ 2025

# కొత్త ఉప రాష్ట్రపతి

## సీపీ రాధాకృష్ణన్





ప్రజా గొంతుక డెస్క్ భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు.ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు.

# జైళ్ల శాఖలో ఏఐ నిఘా వ్యవస్థ

ప్రజా గొంతుక డెస్క్ జైళ్ల శాఖ డ్యూటీ మీట్‌ల చరిత్రలో తొలిసారిగా ఏఐ-ఆధారిత నిఘా వ్యవస్థలు, డ్రోన్‌లు, స్కానర్లు, నిషిద్ధ వస్తువులను గుర్తించే సాంకేతికతలు, రోబోటిక్స్ అధునాతన సమాచార నిర్వహణ సాఫ్ట్‌వేర్ ప్రవేశ పెట్టడం పట్ల జైళ్ల శాఖ పనితీరు మెరుగుపడుతుందనిగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. ఖైదీల సృజనాత్మకత, క్రమశిక్షణ , నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే వివిధ రాష్ట్రాల నుంచి జైలులో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు.




## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



ప్రజా గొంతుక డెస్క్ ఈ నెల 17న నిర్వహించే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు.



## ఆర్ఆర్ఆర్ పనుల ప్రారంభానికి అనుమతివ్వండి

ప్రజా గొంతుక డెస్క్ రీజినల్ రింగు రోడ్డుకు (నార్త్ పార్ట్) సంబంధించి 90 శాతం భూ సేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక, క్యాబినెట్ అనుమతి కోరారు.జాతీయ రహదారులు, రోడ్డు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌కు అనగుణంగా రీజినల్ రింగు రోడ్డు (సౌత్ పార్ట్)కు అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం కోరారు



## సీఎం రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి నోరు విప్పితే అబద్ధాలు తప్ప ఏం లేదని రుజువయిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు.కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టును చేపట్టారని ఎద్దేవా చేశారు. మూసీకి ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ నీళ్లు వస్తున్నాయని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పారంటూ మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజక్టులో భాగంగానే మల్లన్నసాగర్‌కు నీళ్లు వస్తున్నాయన్నారు హరీష్ రావు. కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు వరంగా మారిందని స్పష్టం చేశారు. నిజాలు ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. అన్నీ వదిలేసి.. నడి బజారులో నిలబడినట్లుగా ముఖ్యమంత్రి తీరు ఉందంటూ నిప్పులు చెరిగారు.

# లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం



ప్రజా గొంతుక డెస్క్ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను మొదటి నుంచి ఫార్ములా ఈ రేసు కేసు లొట్టపీసు కేసు అనే చెబుతున్నానని కామెంట్ చేశారు.ఒకవేళ రేసు నిర్వహణలో అవకతవకలు జరిగి ఉంటే.. దమ్ముంటే సర్కార్ తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి కి మీడియా ఎదుటే లై డిటెక్టర్ టెస్ట్ చేయించాలని సవాల్ విసిరారు. అప్పుడు ఎవరు అబద్ధాలు ఆడుతున్నారో తేలుంతుందని అన్నారు. చార్జిషీట్ అనేది ప్రొసీజర్‌లో ఓ భాగమేనని కొట్టిపడేశారు. ఫార్ములా ఈ-కార్ కేసు లొట్టపీసు కేసని.. 'దూద్ కా దూద్.. పానీ కా పానీ' అవ్వడం పక్కా అని అన్నారు. ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో ఒక్క రూపాయి కూడా ఎక్కడా తారుమారు కాలేదని, స్కాం లేదు మన్నూ లేదని కేటీఆర్ కామెంట్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 సెప్టెంబర్ 2025





# రైతులకు భరోసా కల్పించిన కాంగ్రెస్ నాయకుడు సద్దాం హుస్సేన్

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: వేలేరు మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రం వద్ద యూరియా కొరతతో అలమటిస్తున్న రైతులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సద్దాం హుస్సేన్ వారికి భరోసా కల్పించారు.యూరియా సకాలంలో అందేలా ఎమ్మెల్యే, ఎంపీ లతో పాటు సంబంధిత అధికారులను కూడా కోరుతానని హామీ ఇచ్చారు. యూరియా ఖచ్చితంగా వస్తుంది. రైతులకు కష్టాలు రాకుండా కొంచెం ఎక్కువగా పంపించమని నేను అధికారులను కోరతాను అని తెలిపారు.రైతులతో ఆత్మీయంగా మమేకమై మాట్లాడిన ఆయన, సమస్యలు వచ్చినప్పుడు పరస్పరం సహకరించుకోవాలి, సమన్వయంతో పరిష్కరించుకోవాలి అని సూచించారు.గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులు రైతులను ఉత్సాహపరుస్తూ, ఆందోళన చెందకుండా రైతులకు ధైర్యం చెప్పాలని ఆయన కోరారు...



# త్వరలోతెలంగాణ రాష్ట్ర తొలి డీజీపీగా శివ దర్ రెడ్డి.

(ప్రజా గొంతుకు ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లో పత్రిక విలేకరులతో రాష్ట్ర బైండ్ల హక్కుల పోరాట సమితి,ఎల్బీనగర్ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందిగామ వెంకటేష్ మాట్లాడుతూ తమ ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన నల్గొండ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించి, ఉమ్మడి రాష్ట్రంలోనిగుంటూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించుకొని, తెలంగాణ రాష్ట్రానికి ఇంటలిజెన్స్ చీఫ్ కమిషనర్ గా మచ్చలేని మహారాజుగా విధులు నిర్వహించడానికి ఈనెల 30న బాధ్య చేపడుతున్నారని నందిగామ వెంకటేష్, కుంటి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి బ్రోకెన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న డిజిపిగా బాధ్యతలు చేపడుతున్నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు బి శివేందర్ రెడ్డి కి డీజీపీగా బాధ్యతలు చేపడుతున్న వారికి బైండ్ల హక్కుల పోరాట సమితి నందిగామ వెంకటేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# గోస్కే నరసింహులు, నాగిల్ల బాలరాజును పరామర్శించనున్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



కేశంపేట, సెప్టెంబర్ 9(ప్రజా గొంతుక) తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోస్కే నరసింహులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. అదే విధంగా పార్టీ సీనియర్ కార్యకర్త నాగిల్ల బాలరాజు అనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ ఇద్దరిని పరామర్శించేందుకు కేశంపేట మండల మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామానికి విచ్చేసి, వారి ఇళ్లలో వ్యక్తిగతంగా కలుసుకుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోనున్నారు. ఇక ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త తప్పనిసరిగా హాజరు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. గాయపడిన, అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలతో ఐక్యతను చాటేందుకు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలియజేయాలని కోరారు. స్థానికంగా ఈ పర్యటన చర్చనీయాంశంగా మారింది. రవీందర్ యాదవ్ పరామర్శతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపబడుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# మరోసారి బీసీలను మోసం చేసేటందుకే కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి విజయోత్సవ సభ

బీసీ సమాజ్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల పట్టణం మంగళవారం బీసీ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ బీసీ నాయకులతో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీసీల కొరకు కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందనిఈనెల15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని ప్రశ్నించారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి ఇన్ని రోజులు కాలయాపన చేస్తూ కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కపట నాటకం ఆడుతుందన్నారు ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని కానీ బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని ఆయన విమర్శించారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమని బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు యోగ్యం కానీ చర్యలు తీసుకుంటూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. సమావేశంలో బీసీ సమాజ్ జిల్లా నాయకులు బొల్లిశెట్టి లక్ష్మణ్,ఎదునూరి రమేష్, మంచర్ల సదానందం, ఆకుతోట పద్మదేవి, బీసీ సమాజ్ సీనియర్ నాయకులు పెద్దపల్లి సూరయ్య, గందే శ్రీ తిరుపతి, గుమ్ముల సుదర్శన, కొండు రాజు, చెవుల సురేష్, బొట్ల లక్ష్మీనారాయణ, పెద్దపల్లి భీమయ్యలు పాల్గొన్నారు.







# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

వలిగొండ సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో మండలప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బందిమండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరులో

# ఘనంగాకాళోజీ,సర్వేపల్లిరాధాకృష్ణన్,జయంతి వేడుకలు...

ప్రధానోపాధ్యాయులు కే నాగరాజు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లాజిల్లాపరిషత్ఉన్నత పాఠశాల ఆలూరులో, కాళోజీ నారాయణరావు జయంతి,సర్వేపల్లిరాధాకృష్ణన్,జయంతినిపురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.నాగరాజుఆధ్వర్యంలోవివిధరకాలసాంస్కృతికకార్యక్రమాలుఅంగరంగవైభవంగానిర్వహించబడ్డాయి. ప్రధానోపాధ్యాయులు కే.నాగరాజుమార్గదర్శకత్వంలోతెలుగుఉపాధ్యాయురాలు సుజాత విద్యార్థులకుక్విజ్,పాటలపోటీలు,నృత్యప్రదర్శన,వ్యాసరచన,ఉపన్యాస పోటీలు మొదలగు కార్యక్రమాలునిర్వహించారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులుకె.నాగరాజుమాట్లాడుతూ, ఈకార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతనువెలికితీస్తూ,వారిలోనూతనోత్సాహాన్ని నింపాయని ఆయనతెలిపారు. కాళోజీనారాయణరావుతెలంగాణభాషనుసాహిత్యంలో సువర్ణాక్షరాలతో నిలబెట్టారనిమనభాషలో మన సంస్కృతి, సంప్రదాయాలు,ఆత్మగౌరవంనిక్షిప్తమైఉన్నాయనివిద్యార్థులుతెలంగాణ భాషగొప్పతనాన్నితెలుసుకొని,దానినిగౌరవించాలనీ మన భాష మన గుర్తింపుదానినికాపాడుకోవడంమనందరిబాధ్యతఅనికాళోజినారాయణ రావుఅన్నమాటలను ప్రధానోపాధ్యా యులు కే.నాగరాజు విద్యార్థి, విద్యార్థినులకుతెలియజేశారు. ఈసందర్భంగాఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ వేడుకలువిద్యార్థుల్లో సృజనాత్మకతనుపెంచడమే కాక,వారిలో భాష పట్లగౌరవాన్ని,పెంపొందించాయని,ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈకార్యక్రమంలోనారాయణ,రాజేష్ కుమార్, చక్రధర్,ఐలప్ప,సుజాతశ్రీకాంత్,శ్వేత,అస్రాసుల్తానా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీర్వాదం



పార్టీ యువత కృషి అభినందనీయం %-% ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(ప్రజా గొంతుక) మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ ముదిరాజ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మన పార్టీ యువత సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం అభినందనీయం. యువ నాయకులు మరింత శక్తివంతంగా, బాధ్యతతో పనిచేస్తే పార్టీకి కొత్త శక్తి సంతరించుకుంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు యువకులు పాల్గొన్నారు



# బి.ఆర్.ఎస్ పార్టీ ఆద్వర్యంలో మండల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో నెలకొన్న రెండు ప్రధాన సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మండలంలో రైతులు యూరియా లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు. అని తక్షణం రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలి అని అదేవిధంగా రెండో ప్రధాన సమస్య అయిన ప్రదాన రహదారులు భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వలన రోడ్లు మొత్తం పాడై పోయినందువలన తక్షణం మరమ్మతులు చేయాలి అని ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా రేపు ఉదయం ఉదయం 9 గంటల నుండి మండల కేంద్రంలో రైతుల పక్షాన ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గురుదేవ్ విద్యాలయం లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మన గురుదేవ్ విద్యాలయం లో భాషా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు హెచ్. జీ.వి ప్రసాద్ గారు, అకడమిక్ కో ఆర్డినేటర్స్.ఎం.వి.సుబ్రహ్మణ్యం,జి.శ్రీనివాస్ మరియు తెలుగు ఉపాధ్యాయ బృందం కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తెలుగు భాషలోని ప్రక్రియలను ప్రదర్శించారు. తెలుగు భాష గొప్పదనం పై 8 వ తరగతి విద్యార్థినులు బి.గాయత్రి, బి. ఆశ్రిత, ఆరాధ్య, రోహిణి మరియు శ్రీధర హాసిని చక్కని పాట పాడారు. 9 వ తరగతి విద్యార్థి ఎస్.కె.మన్సూర్ కాళోజీ నారాయణ రావు గారి గురించి ప్రసంగించాడు. రెండవ తరగతి విద్యార్థినులు అభి హైందవి, తనుశ్రీ , భవ్యశ్రీ, హేత్విక అచ్చులతో పాటను, ఒత్తుల పాటను పాడి అలరించారు. 3 వ తరగతి విద్యార్థినులు హవిష్య, చరిష్మా అ ఆ లతో పాటను చక్కని అభినయం తో పాడారు. 3 వ తరగతి విద్యార్థిని బి. యోగిత శ్రీ కథా ప్రక్రియ లో భాగంగా చక్కని కథను, 4 వ తరగతి విద్యార్థులు అరుణ్ కుమార్, కె జ్ఞానశ్రీ ,మోక్షిత శ్రీ సాయి, దీక్షా శ్రీ,భువనేశ్వర్, మనోజ్ కుమార్, గోపి, దివ్యశ్రీ శతక ప్రక్రియ లో భాగంగా వేమన సుమతి శతక పద్యాలను పాడారు.5 వ తరగతి విద్యార్థులు శ్రీ ప్రణవ్, లక్ష్మీ వివిధ, విష్ణు ప్రియ,దిత్య.ఆశ్రిత గేయ ప్రక్రియను,6 వ తరగతి విద్యార్థులు జయన్, స్నేహిత్ సాయి రెడ్డి, లోచన్,వేదాంష్,సన్విత్,శ్రీకర్,భాను తేజ నాటక ప్రక్రియను,7 వ తరగతి విద్యార్థులు అరుణ్ తేజ్, స్నిగ్ధత ,పల్లవి కవితా ప్రక్రియను,8 వ తరగతి విద్యార్థిని సి.హెచ్.గీతా జైత్యాశ్రీ ఆత్మ కథా ప్రక్రియను,9 వ తరగతి విద్యార్థులు సిహెచ్.సాయి సంహిత,ఎం.భావజ్ఞ ఇంటర్వ్యూ ప్రక్రియను, పదవ తరగతి విద్యార్థినులు రాహిత్య , హర్షిణి తహీర,యశస్విని,ప్రతిభ, ఎం.దీక్షిత,నిత్య.నందిత,మాధురి అష్టదిగ్గజ కవులుగా అవధాన ప్రక్రియను అద్భుతంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గిరి, అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రమణ్యం,జి.శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయ బృందాన్ని ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందించారు.కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులందరినీ ప్రశంసించారు.

# ఘనంగా ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జోనాతాన్ బాబు అధ్యక్షతన ఘనంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఎన్ ఎస్ ఎస్ పి ఓ మరియు చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు కాళోజీ నారాయణ గురించిమాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 తేదీన కర్ణాటక రాష్ట్రంలో ని బీజాపూర్ జిల్లాలోని రట్టా హళ్లి గ్రామంలో తండ్రి రంగారావుతల్లి రమాబాయమ్మ కు జన్మించినారు.తన విద్యాభ్యాసం వరంగల్ జిల్లాలో మడికొండలో ప్రాథమిక విద్య ను వరంగల్ హైదరాబాద్ లో ఉన్నత విద్య పూర్తి చేసినారు. బహుభాషా వేత్త గా తెలుగు, మరాఠా కన్నడం హిందీ మరియు ఉర్దూ భాష లలో కవిత్వం రాశారు. ఆర్య సమాజ ఉద్యమంలో వందేమాత ఉద్యమంలో గ్రంథాలయ ఉద్యమంలో మరియు నిజాముకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమం లో 1939 మరియు 1943 సంవత్సరంలో జైలు శిక్ష కూడా అనుభవించాడు. “నా గోడవ “ అనే ప్రసిద్ధ ప్రజాకవి కాలోజీ నారాయణరావు రచించిన కవితలు అన్యాయాన్ని అసమానతులను ఎదిరస్తూ ప్రజల ఆర్తిని ఆక్రందనలను ప్రతిధ్వనిస్తూ మానవతా విలువలను బోధిస్తాయి. ఈ కవితలు సామాజిక చైతన్యానికి ప్రతిధ్వనిగా నిలిచాయి.1992 భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం అందించింది. కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టర్ ను అందించింది. ఒక్క సిరా చుక్క లక్ష మెదడులకు కదలిక అంటూ ఆలోచన జ్యోతులను వెలిగించిన కాళోజి 2002 నవంబర్ 13న కీర్తిశేషులు అయ్యారు. తన భౌతిక శరీరాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చారు. ప్రజా కాంక్షలు లను ఎలిగేత్తి చాటిన అస్స లులైన ఉద్యమ కారు ప్రజా వైతాళికుడు కాలజీ నారాయణరావు అని కొనియాడారు. కాలోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం అనేది జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఎ.రాజేంద్ర కుమార్ పి. లక్ష్మీకాంతం యు.రామ కృష్ణ యం.రమేష్ యస్.రాజేంద్ర జీ.ప్రియ కుమార్ రెడ్డి ఏ యూఎం కృష్ణ లైబ్రరీ యన్ ఎ.మోహన్ యు డి సీ మదర్ జస్వంత్ బుజ్జమ్మ అరుణ యశోద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపీ పి ఎస్ నాయకపోడు కాలనీ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలంలోని ఎంపీ పీస్ నాయకపోడు కాలనీ లో,ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. బొమ్మెర.సతీష్ మాట్లాడుతూ,తాను బ్రతికి ఉన్నంతకాలం తెలంగాణ యాస, బాషా కోసం జీవించి, ప్రజల గొడవే తన గొడవ గా భావించి ఉద్యమాలు చేసిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని,అన్యాయాన్ని ఎదురించినవాడే నాకు ఆరాధ్యుడు,అన్యాయాన్ని ఎదురించినపుడే నా గొడవకు ముక్తి, ప్రాప్తి అని, విద్యార్థిని విద్యార్థులు అందరూ కాళోజీ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు. జాటోత్.పద్మ, సి సి హెచ్ వెంకటమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మధిర టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాల సమర్పించి వారి జయంతి వేడుకలను ఘనంగా జరిపి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు మధిర బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డివంగవీడు మాజీ ప్రెసిడెంట్ బొగ్గుల వీరారెడ్డి మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వైవి అప్పారావు శివాలయం మాజీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి దోకుపర్తి సత్యంబాబు కపిలవాయి జగన్మోహన్రావు షేక్ ఖాదర్ భువనగిరి నారాయణరావు పరిశ శ్రీనివాసరావు చీదిరాల రాంబాబు అబ్దుల్ ఖురేషి ఆరుద్ర కొండలరావు, షేక్ మౌలాలి, గుగులోత్ కృష్ణ నాయక్ కోట కోటేశ్వరరావు బెజ్జం కిరణ్ వేల్పుల శ్రీను ఆవుల గోపి తదితరులు పాల్గొని ఘనంగా జయంతి వేడుకలు జరిపినారు.



# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో తేదీ: 13-09-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



# రాయికల్ మండల రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక.

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలంలో రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరుకోవెల వెంకట నర్సయ్య అధ్యక్షులుగా ఏనుగు రాజారెడ్డి ప్రధాన కార్యదర్శిగా బత్తిని నిరంజన్ కోశాధికారిగా సింగని రాందాస్ అసోసియేషన్ అధ్యక్షులుగా సిలువేరి ఆశన్న ఉపాధ్యక్షులుగా కడార్ల లక్ష్మీ నర్సయ్య, రాములు నిర్వహణ కార్యదర్శిగా శ్రీనివాసరావు, ఆకు నర్సయ్య,ప్రచార కార్యదర్శిగా సిలివేరి నర్సయ్య ను ఎన్నుకున్నారు.

# వేధింపులకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో, జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వాంకుడోత్ కల్పన అనే మహిళ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకునే అంతవరకు వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పై అధికారులను పోలీసు అధికారులను కోరుతున్నాము. సంగెం రమేష్ నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి, కండ్లపల్లి, హనుమాజీపేట గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములు గ్రామ పంచాయతీ భవన నిర్మాణము అంగన్వాడి భవన నిర్మాణము పాఠశాలలలో కిచెన్ షెడ్ల నిర్మాణము లు పరిశీలించినారు.వారి వెంట ఆర్ డి ఓ ఇ ఇ హౌసింగ్. పంచాయతీరాజ్. యం పి డి ఓ యం ఆర్ ఓ యం పి ఓ ఆర్ ఐ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 సెప్టెంబర్ 2025

# లింగగిరి గ్రామంలో నూతన అధ్యక్షులు ఎన్నిక - ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్.





వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో , నూతన కమిటీ ని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్అన్నారు.చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామం లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం, గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు లింగగిరి గ్రామ అధ్యక్షులుగా మంద సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్-చీకటి చిన్న రాజు ఉపాధ్యక్షులు: 1.కూరపాటి సదయ్య2.కుక్కల కుమారస్వామిప్రధాన కార్యదర్శులు 1.తాడేం ప్రభాకర్ 2. సప్పిడి సాగర్కార్యదర్శులు:పైండ్ల వెంకన్న అనుముల సుధాకర్కోశాధికారి : బుపెల్లి ప్రసాద్ప్రచారా కార్యదర్శి లు: 1.రాకం సురేష్ 2.సప్పిడి నరేష్కార్యవర్గ సభ్యులు:1బూడిద చిన్న వెంకటేశ్వర్లు2.మంద వేణు3.పేరామాండ్ల సారంగం లింగగిరి యూత్ అధ్యక్షులు పసునూరి ప్రణయ్,వర్కింగ్ ప్రెసిడెంట్ -తాడేం కార్తీక్ ,ఉపాధక్షులు -మాదారపు రఘు ,ప్రచార కార్యదర్శి మాదారపు ఎనోష్ ,ప్రధాన కార్యదర్శి -మంద అఖిల్ ,కార్యదర్శులు - కుక్కల రాజు ,మంద చిన్న అఖిల్ ,కోశాధికారి అజయ్, కార్యదర్శి మేడం రాజు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి , మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ , కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్ ,మండల్ కాంగ్రేస్ ప్రచారా కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిందం కుమార్ ,మాజీ సర్పంచులు చంద్రయ్య ,గణేష్, భాస్కర్ ,మాజీ ఎంపీటీసీ బూడిద రాణీ ,వెంకటేశ్వర్లు,మల్లం సాగర్ ,మల్లం వేణు, దాసరి చిన్న కట్టయ్య, కుక్కల చిన్నమల్లు, ఓరుగంటి ప్రభాకర్ ,అంబాలా శ్రీను ,అంబాలా కుమార్ , జక్కుల సాల్మన్, మాదారపు కోర్నెల్, పులి రాములు,కుసుమ మల్లయ్య బూడిద కుమారస్వామి,రాకం శ్రీను బూరుగు సుధాకర్, తాడేం రామ్ చంద్రు దాసరి వెంకన్న తాడేం చిరంజీవి ,తాడేం శోభన్ ,బూరుగు చిన్న సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకరిమెట్ల హుండి ఆదాయం లెక్కింపు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 09:మెదక్ జిల్లా.శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి దేవస్థానములో మంగళవారం రోజున 6 నెలల హుండీ లెక్కింపు చేయగా రూ. 6,42,043 లు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు , సదరు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ , ఈఓ శ్రీనివాస్,చిన్నగొట్టిముక్క గ్రామస్థులు నారాయణ రావు, నర్సింగరావు, కిషన్ రావు, చంద్రయ్య రావు, పాపయ్య మరియు భక్తులు, శివకేశవ సేవ సమితి గ్రూప్ వారి ఆధ్వర్యంలో హుండి లెక్కింపు జరిగినది.

# అనాథశ్రమంలో పుట్టినరోజు సందర్భంగా అన్నదానము పండ్ల పంపిణీ కార్యక్రమం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 09:మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన పంబల సదానంద్ సంగీత దంపతుల కుమారుడు గురు ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా దొంతి గ్రామ శివారులోని మగ్దంపూర్ చెందిన బేతని సంరక్షణ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం మరియు పండ్లు భోజనం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కత్తి గిరిబాబు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భూమలింగం ( మురళి) షేక్ సాబీర్, కైఫ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ కల్పనను పరామర్శించిన వరంగల్ జిల్లా మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025. నల్లబెల్లి మండలంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్న కల్పన గారు కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల కారణంగా ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్పన గారిని పరామర్శించిన వరంగల్ జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.ఈ సంద్భంగా మాట్లాడుతూ.., వీఆర్ఏ కల్పనను వేధింపులకు గురి చేస్తూ ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి.నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ కల్పనను లైంగిక వేధింపులకు గురి చేస్తూ,తప్పుడు ధ్రువపత్రాలు ఇవ్వాలని మానసికంగా వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులుపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.మహిళా అధికారులను ప్రభుత్వ కార్యాలయాలలో స్వేచ్ఛగా పని చేసుకోకుండా , ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుతూ అధికారులను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, వీఆర్ఏ కల్పన ఆత్మహత్యకు గల కారణాలను తన సూసైడ్ నోట్ లో లెటర్ లో తెలిపిన విధంగా బాధ్యులందరినీ వెంటనే కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, రవి చిన్నరాథోడ్, పెరుమండ్ల రవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు.



ప్రజా గొంతుక న్యూస్ /రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, సీపీఓ సూపరిండెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



# స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలను మండల రెవెన్యూ అధికారి నాగార్జున మరియు ఎంపీడీవో చిరంజీవి మండల విద్యాధికారి రాఘవులు ఎంపీవో సుష్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని క్రీడల వల్ల క్రమశిక్షణ అలవర్చుకోవడానికి వ్యక్తి పరిపూర్ణ వికాసానికి ఉపయోగపడతాయని తెలిపారు, గెలుపోటములు సహజమని మానసిక విద్యతో పాటు శారీరక విద్య అవసరమని పేర్కొన్నారు. దాదాపు దీనిలో 18 గ్రామాల నుండి జట్లు వచ్చాయి అదేవిధంగా 350 వరకు క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు వి రమణి ఎస్ జిఎఫ్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజర్ రాజగోపాల్, మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ అనురాధ, ప్రశాంతి,ఎ ఎన్.ఎం జలజ గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# స్వాతంత్ర సమరయోధుడు

కాళోజి సేవలు మరువలేని మున్సిపల్ కమిషనర్ టి .రమేష్.ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు కాళోజీ నారాయణరావు జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్ ఆయన ఫోటోకి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా ఆయన దేశానికి సేవ చేసిన సేవలు మరువలేనివనికాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతారని. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహార%శీ%గా, కవిత్వం వ్రాసిన ప్రజాకవి గా, హక్కులడిగిన ప్రజల మనిషిగా, ఉద్యమం నడిపిన ప్రజావాది గా, మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని ఈ సందర్భంగా తెలియజేశారు.పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడని ,తెలంగాణా ఉద్యమకారుడిగా మరువలేని సేవలు అందించారని పేర్కొన్నారు కాళోజీ కి స్వాతంత్ర్యసమరయోధుడిగా ఆయన చేసిన సేవలకు గాను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానముల కన్నా అన్నదానం మిన్న.తాళ్లపల్లి మనోజ్ గౌడ్ .



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మండల కేంద్రంలో తాళ్ళపల్లి హాసిని గౌడ్ జన్మదినం సందర్భంగా రోడ్డు యాచకులకు బట్టల పంపిణీ , అన్నదానం. సుల్తానాబాద్ మండల కేంద్రంలో యాచకులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కూతురు హాసిని గౌడ్ 10వ జన్మదినం సందర్భంగా 20 నుండి 25 మందికి యాచకులకు మహిళలకు చీరలు, పురుషులకు పాయింట్ షర్ట్ ఇవ్వడం జరిగింది. గత 12 సంవత్సరాలుగా కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా, అనాధాశ్రమాల్లో ,వృద్ధాశ్రమాల్లో మానసిక వికలాంగుల ఆశ్రమాల్లో వస్త్ర దానం చేస్తున్నట్లు, అన్నదానం చేస్తున్నట్లు, నిరుపేదలకు వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేస్తూ, గత ఆరు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా చలివేంద్రాలు నిర్వహిస్తూ, నిరుపేదలకు ఇప్పటికి 226 పెళ్లికానుకలు బీరువాలు ఇవ్వడం జరిగిందని, హాస్పిటలైజ్ అయిన వారికి నిత్యవసర సరుకులు, చనిపోయిన నిరుపేదలకి నిత్యవసర సరుకులు, హాస్పిటల్స్ లో ఉన్న నిరుపేదలకి డిస్కౌంట్లు ఇప్పించడం, ఆపద ఉన్న ప్రతి చోట అన్ని రకాలుగా సేవలు అందిస్తున్నట్లు, ఎల్లప్పుడూ మా సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని , బిఆర్ఎస్ బిసి రిజర్వేషన్ జెడ్పిటిసి ఆశవహా అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అని నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజుకుమార్, సరేష్, దేశెట్టి రమేష్ రమాకాంత్, వినయ్, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలో ఉత్సాహం

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో నిర్వహించిన మండల స్థాయి కళా ఉత్సవం ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా సాగింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను కళారంగంలో అద్భుతంగా ప్రదర్శించారు.ఈ పోటీలకు సీనియర్ తెలుగు ఉపాధ్యాయురాలు ఆర్.ఎన్. ఉమాదేవి, సంగీత ఉపాధ్యాయురాలు ఎస్.హేమారాణి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ధర్మ ప్రకాష్, ఉపాధ్యాయ బృందం సమన్వయం చేశారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈఓ డాక్టర్ రామ్ధన్ తెలిపారు. ఎంపికైన వారిలో సోలో శాస్త్రీయ నృత్య విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్కు చెందిన దక్ష రెడ్డి, బృంద నృత్య విభాగంలో లాస్య, రేణుక, మధుప్రియ, రిత్విక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్, కథకథనంలో మౌనిక (కస్తూర్బా గాంధీ విద్యాలయం) ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జయముఖి విద్యార్థులకు గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్ (గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్ )గా ఎంపిక.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ముగ్ధంపురం గ్రామంలో , జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్ లో ఈ రోజు 09- 09- 2025 మంగళవారం రోజున గూగుల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ 1100 విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనగా ప్రతిభావంతులైన కొద్దిమంది విద్యార్థులనే ఎంపిక చేస్తారనీ, దానిలో మన కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు కావడం చాలా సంతోషంగా వుందని, ఒక పత్రిక ప్రకటన తెలిజేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు సిఎస్సి విభాగం నుండి థర్డ్ ఇయర్ చదువు తున్న పోకల సంతోష్ , ఫైనల్ ఇయర్ చదువు తున్న పోకల మణికంఠ , సి ఎస్ ఎం నుండి ఫైనల్ ఇయర్ చదువుతున్న అక్షయ్ కుమార్ గారు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం, కొత్త టెక్నాలజీలను విద్యార్థులకు పరిచయం చేయడం, వర్క్‌షాపులు మరియు ట్రైనింగ్ ప్రోగ్రాములు నిర్వహించడం వంటి బాధ్యతలు నిర్వహించనున్నారు.గూగుల్ స్టూడెంట్ అంబాసిడర్ గా ఎంపిక కావడం ద్వారా జయముఖి ప్రతిష్టను మరింత పెంచారు. ఈ విజయం ద్వారా ఇతర విద్యార్థులకు స్ఫూర్తి కలిగేలా ఉంటుంది.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి గారు మాట్లాడుతూ, “ఈ విజయంతో మా విద్యార్థుల ప్రతిభకు గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థ గుర్తింపు లభించడం ఆనందదాయకం. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మా ఆశీర్వాదాలు” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల ఓ ఎస్ డి శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి గారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు గారు,డీన్ ఆఫ్ అకాడమీ డాక్టర్ హమీద్ పాషా,సి యస్ ఈ హెడ్ డాక్టర్ జోసెమేరీ, డాటాసైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సి యస్ ఎమ్ హెడ్ ప్రొఫెసర్ వరుణ్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు .






# మండల స్థాయి చదరంగం పోటీలు విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చదరంగం పోటీలు విజయవంతంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి జూనియర్ విభాగంలో 16 మంది, సీనియర్ విభాగంలో 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 80 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలను మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ ప్రారంభించారు. చదరంగం విద్యార్థుల్లో ఆలోచన, సృజనాత్మకత, సామర్థ్యాన్ని పెంపొందించే క్రీడ అని ఆయన అన్నారు.పోటీలకు చీఫ్ ఆర్బిటర్గా రజనీకాంత్, ఆర్బిటర్ అండ్ కోఆర్డినేటర్‌గా అయితా శ్రీనివాస్ వ్యవహరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మైసయ్య, శైలేందర్ సింగ్, రమేష్, సురేష్, శ్రీనాథ్, ప్రసన్న అమృతాలు సమన్వయకర్తలుగా పనిచేశారు.పోన్నాల రామయ్య, మామిడాల వెంకట్రాజములు పాట్రన్స్‌గా వ్యవహరించి, విజేతలకు బహుమతులు అందజేశారు....

# యువత నుండి మేధావుల వరకు, దేశ సేవ కోసం బిజెపి పిలుపు...!

భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజా గొంతుక ):నాయకులతో కలిసి, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో “సేవ పక్షం %-% 2025” కార్యక్రమానికి సంబంధించిన ప్రారంభసమావేశంనిర్వహించబడింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు టపాల రామాంజ నేయులు హాజరై “సేవా పక్షం” కార్యక్రమాలను విస్తృతంగా వివరించారు.దేశ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సేవ పక్షం కార్యక్రమాలునిర్వహించబడతాయని తెలిపారు. 17.09.2025 %-% అన్ని మండలాలు, మున్సిపా లిటీలలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలి. ప్రతి శిబిరంలో కనీసం 75 యూనిట్ల రక్తం సేకరించాలి. 18.09.2025 %-% మహిళా మోర్చా ఆధ్వర్యంలో ‘ఆత్మనిర్భర భారత్’, ‘వికసిత్ భారత్’ అంశాలపై చిత్రలేఖనం కార్యక్రమం అసెంబ్లీ స్థాయిలో నిర్వహించాలి.18.09.2025 %-% శక్తి కేంద్రాలు, మండల కేంద్రాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించాలి. కార్యక్రమానికి ముందు, తర్వాత పరిసరాల ఫోటోలు, చిన్న వీడియోలు తీసి ప్రచారం చేయాలి. స్థానిక సెలబ్రెటీలు పాల్గొనాలని ఆహ్వానించాలి. 21.09.2025 %-% యువ మోర్చా ఆధ్వర్యంలో ‘నమో మారథాన్’ రాష్ట్ర స్థాయిలో 2%-%3 కి.మీ మేర నిర్వహించి, యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి. 25.09.2025 %-%బూత్ స్థాయిలో మొక్కలు నాటి, దీన్ దయాల్ జీకి నివాళులు అర్పించి, ప్రసంగ కార్యక్రమాలు నిర్వహించాలి.(2) జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలి.(3) డాక్యుమెంటరీ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలి.(4) ఖాదీ స్టాల్ ఏర్పాటు చేయాలి.27.09.2025 %-% ఎంపీ, ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసి, సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలి.28.09.2025 %-% పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, అర్జున అవార్డు పొందిన విశిష్ట వ్యక్తులకు హైదరాబాద్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలి. 02.10.2025 %-% మహాత్మా గాంధీకి, లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులు అర్పించి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలు నిర్వహించాలి.ఈ కార్యక్రమాల ద్వారా సేవా భావంతో దేశాభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీబీజేపీఅధ్యక్షులుఎస్.రామచంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ చారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, మను రెడ్డి, బ్రహ్మయ్య చారి, అంజి, ఖుషి తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల మంగళవారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ , ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మేకల దాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను సెమినార్లు సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలని సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుంది ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలి తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు జాగీర్ధాలు దేశముఖ్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందే ఈ పోరాటం, పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగినది భువనగిరిలో జరిగిన. ఆంధ్ర మహాసభ ద్వారా తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్దూం మొహియుద్దీన్ లు గేరిల్లా దళాలను ఏర్పాటు చేసి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారు పోరాట ఉద్యమస్ఫూర్తిగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగినది భారత దేశ స్వాతంత్రం రావడం జరిగింది కానీ ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి హిందూ ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తూ చెప్పడం జరుగుతుంది. స్వాతంత్రం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదు ఆ చరిత్ర వారికి తెలియదు ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర కర్ణాటక ఉండేది ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, కళిందర్ అలీ ఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, కుంచాల శంకరయ్య, కాదండి సాంబయ్య, పూజారి రామన్న,ఎగుడ మొండి, నాయకులు, నరసయ్య, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు




# .తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం నుండి అమలు చేయబోతున్న...

– కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ అక్షర స్యత కార్యక్రమం.జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 ( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరిగిన సమావేశం కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని సంపూర్ణ అవగాహన చేసుకుని విజయవంతంగా పాఠశాలల్లో అమలు చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన సముదాయ సమావేశంలో విద్యా శాఖ నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని 100 శాతం చేరుకోవడానికి ప్రభుత్వం కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ అక్షరాస్యత కరికులం ను రూపొందించి 1 నుండి 5 తరగతులవరకు కూడా కంప్యూటర్ మరియు కోడింగ్ లాపై రిసోర్స్ పర్సన్లు భీముడు, నాగరాజులు అవగాహన కల్పించారు.ఎఫ్ ఎల్ ఎన్ సంబంధిత పరీక్షలు, మధ్యాహ్న భోజన అమలు, విద్యార్థుల హాజరు మొదలగు అమశాలపై సమీక్ష చేశారు. అందరూ సమయ పాలన పాటించి, గుణాత్మక బోధన జరపాలని సూచించడం జరిగింది.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వెంకట్రాములు మరియు నాగరాజు లను సన్మానించారు.ఈ సమావేశంలో వివిధపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ఆంజనేయులు గౌడ్, విజయభాస్కర్, నల్లన్న, భీముడు, నాగరాజు, సీతం నాయుడు, రజిత, నాగరాణి మరియు రాధాలు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో నార్సింగ్‌మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి

లంచం కోసం 10 లక్షల డిమాండ్ %-% 4 లక్షల రూపాయలతో రెడ్‌హ్యాండెడ్‌రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):ప్రభుత్వ శాఖల్లో జీతాలు తీసుకుంటూనే అక్రమార్జనకు పాల్పడుతున్న అధికారులు ఒకరి తర్వాత ఒకరు ఏసీబీ బారిన పడుతున్నారు. తాజాగా గండిపేట మండలంలోని నార్సింగ్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక ఏకంగా 10 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేసి, అందులో 4 లక్షలు స్వీకరిస్తుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే%ా% మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి తన ప్లాట్ ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) క్లియర్ చేయమని మణిహారికను అభ్యర్థించాడు. దానికి బదులుగా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వినోద్ మంగళవారం 4 లక్షలు మణిహారికకు అందజేయగా, ఏసీబీ డీసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలోని బృందం అక్కడికొచ్చి ఆమెను పట్టుకుంది.ప్రస్తుతం మణిహారికను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఆమె కార్యాలయంతో పాటు ఇల్లు, బ్యాంక్ అకౌంట్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఎంత అవినీతి సొమ్ము కూడబెట్టిందన్న దానిపై దర్యాప్తు జరుగుతోంది.





# మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ బి జైదాస్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి జైదాస్ మాట్లాడుతూ తెలంగాణ భాషలోని యాసను మాధుర్యాన్ని తన రచనలలో పొందుపరచి తెలంగాణ వానిని ఎలుగెత్తి చాటిన ప్రజాకవి, ప్రజల మనిషి చైతన్య మూర్తి కాళోజీ అని పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అంటూ ఆయన జీవిత కాలమంతా ప్రజా ఉద్యమాలకు ధారపోసిన మహా మనిషి అని అన్యాయాన్ని ఎదిరించిన కాలోజీ కలము నుండి జాలువారిన ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క తూటా భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపిన నిరసన కెరటం అని నినాదించిన మహానీయుడు కాలోజీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి తౌరియా అధ్యాపకులు ఆర్ లత ఆర్ సి ఎహెచ్ సాంబయ్య యూ కృష్ణ జి కృష్ణ జి విక్రమ్ బి ఉపేందర్ టీ నాగరాజు దేవదాస్ కె కొండలరావు పి కమల వి భాగ్యలక్ష్మి,ఎస్ కె జరీనా బేగం టీ ప్రగతి పి అరుణ శుభారాణి సుధారాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం10 సెప్టెంబర్ 2025

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నూతన క్రీడా కమిటీ నియామకం



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 9 /కొత్తగూడెం: సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో 2025–26 సంవత్సరానికి గాను నూతన వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ %ు% జీఏ) కమిటీని నియమించారు. జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన ఈ కమిటీ కార్యకలాపాలను పర్యవేక్షించనుంది. ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుంది.నూతన కమిటీ సభ్యులుప్రధాన కమిటీ: అధ్యక్షుడు: ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా,ఉపాధ్యక్షుడు: జి. వి. కోటిరెడ్డి, ఎస్ఓ టు జిఎం, కొత్తగూడెం ఏరియా,ముఖ్య సమన్వయకర్త: జి. వెంకట మోహన్ రావు, డిజిఎం (పర్సనల్), గౌరవ కార్యదర్శి: జి. హరీష్, డిప్యూటీ పిఎం, జిఎం కార్యాలయం,ఆర్గనైజింగ్ కార్యదర్శి: ఎం.సి. పోస్నెట్, సహాయ క్రీడా పర్యవేక్షకుడు క్రీడా సమన్వయకర్త: బి. భీముడు, ఈపీ ఎలక్ట్రీషియన్, వీకేసీఎంవివిధ క్రీడల కెప్టెన్లు:జనరల్ కెప్టెన్: బి. వెంకటేశ్వర్లు,ఫుట్‌బాల్: బుర్ర రాజ్ కుమార్ హాకీ: ఎస్.కె. గులామ్ గౌస్, వాలీబాల్: సిహెచ్. ప్రేమ్ కుమార్ బాస్కెట్‌బాల్: ఇ. రత్న కుమార్క్రికెట్: సిహెచ్. సంగ రావు, కబడ్డీ: ఎ. మహేష్బా,ల్ బ్యాడ్మింటన్: ఆర్. భారని, బాడీ బిల్డింగ్: ఎం. రామకృష్ణ, వెయిట్ లిఫ్టింగ్: కె. సాయి రాకేష్,వర్ లిఫ్టింగ్: ఎస్.కె. ఖాజా పాషా లాన్ టెన్నిస్: జె. రాంబాబు, టేబుల్ టెన్నిస్: ఎల్. అజయ్ క్యారమ్స్: ఎన్. మల్లికార్జున్, చెస్: ఎం. మధు కృష్ణ,షటిల్ బ్యాడ్మింటన్: కే. నాగ మోహన్స్రాం,స్మృతిక కెప్టెన్: ఎం. శశికాంత్, అథ్లెటిక్స్: కె. శ్రీనివాస్ రెడ్డి స్విమ్మింగ్: ఎ. శమంత్రో, బాల్: కె. సౌజన్య,మహిళా ప్రతినిధి: ఇ. సుష్మ రాణి,సెప్టెంబర్ 10న క్రీడల ప్రారంభంకొత్తగా ఎన్నికైన ఈ కమిటీ ఆధ్వర్యంలో 2025–26 వార్షిక క్రీడలు సెప్టెంబర్ 10, బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ నందు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10:00 గంటలకు కబడ్డీ మరియు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలతో ఈ వేడుకలు మొదలవుతాయి. ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించడంలో ఎంతగానో తోడ్పడతాయని ఆయన అన్నారు. ఈ క్రీడా పోటీల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని టీమ్ కెప్టెన్లను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓ టు జిఎం జి.వి. కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి. హరీష్ సహా వివిధ విభాగాల ప్రతినిధులు, క్రీడా కెప్టెన్లు పాల్గొన్నారు.

# కమ్యూనిజానికి అంత లేదు – కమ్యూనిస్టులకు మరణం లేదు – కూనంనేని

## ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 9 కొత్తగూడెం






:కమ్యూనిజానికి అంతం లేదు, కమ్యూనిస్టులకు మరణం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిసిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారంకొత్తగూడెం క్లబ్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలువేసి నివాళ్లర్పించారు. జిల్లా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష అధ్యక్షతన జరిగిన ఈ సభలోసంతాపతీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ సురవరం జీవితంతెరిచిన పుస్తకం అన్నారు.విద్యార్థి దశలోనే ఏఐఎస్ఎఫ్ జెండాను చేతబూతి విద్యారంగసమస్యలపై గళం ఎత్తిన సుధాకర్ రెడ్డి యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘంనేతగా, సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎదిగారని చెప్పారు. తొలినాళ్ల నుండి ప్రశ్నించే తత్వం ఉన్నఆయన చట్టసభల్లో ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తి పాలకులను నిలదీసేవారని చెప్పారు.పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ప్రజలచే ఎన్నుకోబడ్డ ఆయన నల్గొండ జిల్లా ఫ్లోరైజ్‌సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించారని చెప్పారు. 83 ఏళ్లపాటు జీవించిన ఆయన64 సం.లుగా ప్రజాజీవితాన్ని గడిపారని చెప్పారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకురెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు పలు ప్రాంతాలకు చెందిన అన్ని పార్టీల నాయకులుసైతం తరలివచ్చారని, రాగద్వేషాలకు తావులేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద ఎత్తునప్రచారాన్ని, ప్రసారాలు చేశాయని చెప్పారు. కమ్యూనిస్టులు బ్రతికున్నప్పుడే కాదని, చనిపోయినతర్వాత కూడా ఉధ్యమస్ఫూర్తిని రగిలిస్తారని చెప్పారు. ఈ మధ్యకాలంలో చనిపోయినకమ్యూనిస్టు నేతలైన సీతారాం ఏచూరి, మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుల మరణంలో సైతం ఇదే చోటు చేసుకుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలమధ్యలో ఉండే వారు కేవలం కమ్యూనిస్టులే అని, బూర్జువా పార్టీల మాదిరిగా తెప్పదాటేసే టైపుకమ్యూనిస్టు పార్టీది కాదన్నారు. అందుకే ప్రజాక్షేత్రంలో భారతకమ్యూనిస్టు పార్టీ వందేళ్లపాటుమనగలుగుతోందని, మరో వందేళ్లయినా ఇవే సిద్ధాంతాలతో ప్రజాశ్రేయస్సు, సంక్షేమం, కార్మికకర్షక, వ్యవసాయ కూలీలు హక్కులు, మహిళా హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు.పదునైన ఉధ్యమాలను ముందుకు తీసుకెళ్లడమే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని,ఆయన స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు మాట్లాడుతూదేశం ప్రమాదపు అంచులో ఉందని, దేశాన్ని పాలిస్తున్న మతతత్వ బిజెపి ప్రజలపై అప్రకటితయుద్ధాన్ని సాగిస్తోందని చెప్పారు. ప్రజాసమస్యలపై గళమెత్తుతున్న వారిని నిర్బంధాల పాలుచేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని, ఇలాంటి వారిని ఎదురించ గల్ల సత్తా ఒక్కకమ్యూనిస్టులకు మాత్రమే ఉందని, అందుకే నేడు ప్రపంచం మొత్తం కమ్యూనిస్టులనుకోరుకుంటుందని చెప్పారు. కమ్యూనిస్టుల పని అయిపోయిందని, వారి పస తగ్గిందని కొందరుఅంటున్నార, ఇది సత్యదూరం అన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్న రోజుల్లో ఉద్యమాల ద్వారాప్రశ్నిస్తారని, అమరత్వం పొందిన తర్వాత స్ఫూర్తిని నింపి నిలదీసే వందలాదిగొందుకలవుతారని అన్నారు. 18 సం.లకే ఓటు హక్కు కావాలంటూ 2లక్షల మందివిద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ముందు చూపున్న నేత సురవరం అని,యువజన నాయకునిగా, వ్యవసాయ కార్మిక సంఘం నేతగా చేసిన పోరాటం అజరామరంఅన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండటం ప్రజలకు ఎంతో మేలని, సురవరం ఎంపిగాపనిచేసిన రోజుల్లో అనేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రధానభూమిక పోషించారని,మహ్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం, అటవీ హక్కుల చట్టం తేవడం లో సురవరం చేసినకృషి మరువలేనిదన్నారు. సురవరం మరణం అనంతరం ఆయన సతీమణి సుధాకర్ రెడ్డి పేరిటఉన్న నాలుగున్న ఎకరాల భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ప్రజలకురాసిచ్చేశారని, ఆ స్థలంలో కాలేజీ భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని రూ.3 కోట్ల నిధులను కూడా విడుదల చేస్తూ జీఓను తెచ్చిందన్నారు. కమ్యూనిస్టులు బ్రతికున్నా,చనిపోయినా ప్రజల మేలు కోసమే ఆలోచిస్తారని, ప్రశ్నిస్తూనే ఉంటారన్నారని చెప్పారు.సురవరం లాంటి మేధావులు లేనిలోటు తీరనిదని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నంటేపేద, మధ్య తరగతి వర్గాలకు మేలని, కమ్యూనిస్టులు ఏకమైన నాడు రాజ్యస్థాపన సాధ్యమనిచెప్పారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాజీ ఎంఎల్ఎ గుమ్మడి నర్సయ్య, సిపిఎం జిల్లానాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాస్ లైన్ నాయకులు అవునూరి మధు మట్లాడుతూకమ్యూనిస్టులు చనిపోయినప్పటికీ ధృవతరాల్లో వినీలాకాశంలో వెలుగుతూనే ఉంటారని, వారిపోరాటాలు, స్ఫూర్తి నిరంతరం వారిని గుర్తు చేస్తునే ఉంటాయని అన్నారు. ప్రజాక్షేత్రంలోకమ్యూనిజం ఎప్పుడూ వాడిపోదని, కమ్యూనిస్టు నాయకులు నిరంతర జీవించే ఉంటారన్నారు.అనంతరం పినపాక ఎంఎల్ఎ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలోఓనమాలు నేర్చుకున్న తాను నేడు ఎంఎల్ఎ స్థాయికి చేరానని, దానికి కమ్యూనిస్టు పార్టీ ద్వారాపడ్డ మూలాలే అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఎంపిగా ఉన్న రోజుల్లో ప్రజా సమస్యలపరిష్కారానికి పెద్దఎత్తున పాటుపడ్డారని, ఆయన స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకుసాగాలన్నారు. వైరా ఎంఎల్ఎ రాప్రస్ నాయక్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు ప్రజల కోసంబ్రతికే వారని, వారిని చూస్తూ రాజకీయాలు నేర్చుకున్నామని, వారికి సమస్యల పరిష్కారం తప్పపదవులతో పనిలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరివెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి,నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, చంద్రా నరేంద్ర, వై ఉదయ్ భాస్కర్ తో పాటు గ్రంధాలయచైర్మన్ పసుపులేటి వీరబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాధం,టిడిపి నాయకులు కనగాల రాములు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, అల్ల మురళీ, కంచర్లచంద్రశేఖర్,ముద్దా బిక్షంతో పాటు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కాళోజి నారాయణరావు జయంతి.

కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం రచనలు ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు కవి కాళోజి నారాయణరావు,జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మైనార్టీ సెల్ అధ్యక్షులు గద్వాల 29 వ వార్డు కౌసర్ బెగ్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 ( ప్రజా గొంతుక): కాళోజి నారాయణరావు తెలంగా ణ స్వతంత్ర సమరయో ధుడు ప్రజాకవి పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజి నారాయణరావు111వ జయంతి సందర్భంగా.. సమ సమాజానిర్మానానికి కాళోజి బాటలు వేశారని ఆయన జయంతిని తెలంగాణ భాష దినోత్సవం గా జరుపుకోవాలని రాష్ట్రానికి గర్వకారణమని అలాగే తెలంగాణ భాష ప్రజల అవసరాల కోసం కాలేజీ నిరంతరం కృషి చేశారని తన కవితలు రచనలు ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు పుట్టక నిధి బతకడంతో దేశాన్ని అని నినాదించిన కాళోజి జీవితం మొత్తం తెలంగాణ భాష సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించి అణచివేత అన్యాయాలపై దిక్కర స్వరం వినిపించారని తెలిపారు.



# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

గండీడ్ సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్ గౌడ్ గారిని గండీడ్ మండల కేంద్రం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శాలువతో సన్మానం చేసిన మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు %ు% ఉపాధ్యాయులు కార్యక్రమంలో మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్ సల్కర్ పెట్ కాంప్లెక్స్ జిహెచ్ఎం విజయలక్ష్మి, పి.ఆర్.టి.యు.టి.ఎస్ మండల అధ్యక్షులు ఎ.శ్రీనివాస్ రెడ్డి టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, పి.ఆర్.టి.యు తెలంగాణ మండల అధ్యక్షులు జి.మహిపాల్ రెడ్డి, టి.జి యు.ఎస్ మండల అధ్యక్షులు లావుడ్యా రవీందర్, కొమిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడ్యా సేవియా, బస్సురుగొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావుడ్యా కిషన్, సల్కర్ పేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, గండీడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చిన్న వార్వాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, వెన్నచేడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, కాంప్లెక్స్ మీటింగు కు వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గణపతికి పూజకు లడ్డు ప్రసాదం సమర్పించిన బి.వెంకటేష్ కు ఘనంగా సన్మానం

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి,బదుల వెంకటేష్ సుమారు 3,000 రూపాయల తో 11 కేజీల లడ్డు ప్రసాదాన్ని సమర్పించారు.ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బత్తుల వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో. గ్రామ మాజీ ఉప సర్పంచ్ బి.రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.చంద్రయ్య, సభ్యులు జి.పాండు,టి. లక్ష్మీనారాయణ,టి. అంజిలయ్య. గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో మృతి చెందిన బన్నీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పల్లా.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:09:: మద్దూరు న్యూస్:శనివారం నాడు సాయంత్రం ఏడు గంటల సమయాన మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామం, ఎస్సీ కాలనీలో వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు కోసం గ్రామ సమీపంలో, రోడ్డు ప్రక్కన ఉన్న పశువుల తొట్టి వద్ద, ట్రాక్టర్ కడుగుతున్న నేపథ్యంలో, ట్రాక్టర్ ట్రాలీ పైకి లేపడంతో, 12 ఫీట్ల ఎత్తులో ఉన్న 11 కేవి విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశత్తు ఏలూరి సాయిరాం(బన్నీ), అనే యువకుడు మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మృతి చెందిన సాయిరాం(బన్నీ) కుటుంబ సభ్యులను పరామర్శించి, 10,000 పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, ఎల్లప్పుడు ఆపదలో అండగా నేనున్నానంటూ వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ ఎం.పీ.పీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మద్దూరు మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, దూల్మిట్ట మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, మేక మల్లేశం, ఏలూరి కృష్ణ, కర్ణాకర్, బాలరాజు, శివ, సుధాకర్, అజయ్, హేమంత్, నిఖిల్, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దోటి గణేష్ జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. గుర్రంపోడు మండల బిఆర్ఎస్ నాయకులు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ప్రధాన అనుచరుడు చామలేడు గ్రామానికి చెందిన దోటి గణేష్ జన్మదిన వేడుకలు గుర్రంపోడు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, పానుగుండ్లవెంకన్న,కామల్ల రాములు, వెలుగు శంకర్, గుర్రంపోడు గ్రామశాఖ అధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, కొండ్రపల్లి గిరి, మేడి లింగయ్య, కట్ట బోయిన రాంబాబు, గిరి, శ్రీను, అలుగుబెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## చర్ల నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ

ఉద్దవోలు రాము కు బెస్ట్ టీచర్ అవార్డు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్య ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాజేడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పనిచేస్తున్న యు ఎస్ ఆర్ ఎం సత్యనారాయణ ఉత్తమ అధ్యాప కుడిగ కార్మికశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి వారు మరియు ఉపాధి కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఐఏఎస్ వారి చేతుల మీదుగ సోమవారం హైదరాబాద్ లో అవార్డు అందుకోవడం జరిగిందిఈ అవార్డు తనకు జన్మనిచ్చి, చదువు నేర్పించిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులు అందరికీ అంకితం ఇస్తున్నానని ఆయన అన్నారు.



## మండల స్థాయి గురు పుజోత్సవ కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 9: మెదక్ జిల్లా.మండల కేంద్రమైన శివంపేటలో మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి మరియు విశిష్ట అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీమతి సుహాసిని రెడ్డి పాల్గొన్నారు.వీరు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని మరియు వారి అంకిత భావాన్ని కొనియాడారు.మరియు ఈ సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువా మోమెంటో మరియు సర్టిఫికెట్ లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు భారతి కోడె మరియు శ్రీనివాస్ లు కూడా పాల్గొని వారి సహకారాన్ని అందించారు. మరియు మండల ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ కమలాద్రి మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు మండల జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్, తదితరులు పెద్ద సంఖ్యల హాజరయ్యారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేయాలి

డీఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు.మధ్యాహ్న భోజన వంట గది, వంట సామగ్రిని తనిఖీ చేసి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రమించాలని సూచించారు.తరువాత ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి పెంపొందించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, బోధనలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని డీఈఓ రమేష్ కుమార్ ఆదేశించారు.

## వందరోజుల ప్రణాళిక విజయోత్సవ సభ

ఉత్తమ పారిశుద్య కార్మికులకు సన్మానం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్వందరోజుల కార్యాచరణ ప్రణాళిక విజయోత్సవ సభలో పాల్గొన్న చౌటుప్పల్ పురపాలక సంఘం కమిషనర్ జి వెంకట్ రామ్ రెడ్డి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన ఈరోజు విజయోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో బెస్ట్ వర్కర్ అవార్డు ను గుడ్డేటి పారిజాత, దుబ్బాక అంజయ్య,



ఉబ్బు నరసింహ,ఎర్ర యాదయ్య లను,(ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా) సన్మాన పత్రాన్ని బహుకరిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులుగా మీరు చేస్తున్న సేవలు చౌటుప్పల్ పట్టణానికి విలువ కట్టలేనివి అని, ఇదేవిధంగా కష్టపడి పని చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ 2026 అవార్డును చౌటుప్పల్ కు తీసుకురావాలని కోరుకున్నారు.వందరోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడికి వందనాలు తెలియజేస్తూ, వందరోజుల విజయోత్సవ ప్రతిజ్ఞను వారితో చేయించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో సీనియర్. అసిస్టెంట్ రఘుపతి,ఏవో రవీందర్,ఆర్ ఐ దీప, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు అధికారులు, టిఎంసీ కవిత, మెప్మా బృందం, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు గోలి ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తల్లీ తండ్రులు ఎంతో ఆశతో తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడుతూ పిల్లల చదువులకోసం కష్ట పడుతున్నారు అని జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గోలి ప్రభాకర్ అన్నారు విద్యార్థిని విద్యార్థులు చిత్తశుద్ధితో ముందు చూపుతో ఉన్నతమైన ఆశయంతో బాగా చదువుకుని ప్రయోజకులు అయినప్పుడే కన్న తల్లీ దండ్రులకు సంతోషం అని అన్నారు మంగళవారం మధ్యాహ్నం చోటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు దేశం కోసం పోరాడి అమరులు అయిన స్వాతంత్ర సమర యోధుల చిత్ర పటాలు గీసే పోటీలు మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు అనంతరం పోటీలో గెలిచిన 1వ, 2వ, 3వ. బహుమతులు ప్రతి తరగతి విద్యార్థులకు ఇచ్చారు ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ జై భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోవడానికి సహాయపడుతుంది అని చెప్పారు మంచి పరిజ్ఞానం మంచి ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి సహాయం చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొల్లి రవికుమార్ మరియు క్రాంతికుమార్ స్వప్న గౌసియా మమత స్వరూప లింగస్వామి లలిత శైలజ రజిత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు రాము ఉపాధ్యాయ ఉపాధ్యాయనులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణభాషదినోత్సవం

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు ప్రజా కవి కాళోజి గారి జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా జరుపుకోవడమైనది ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి నీ,విద్యార్థులు తెలుగు భాషకు సంబంధించిన వివిధ రకాల పద్యాలు గద్య కవితలు మరియు చాటువులు తదితర అంశాల యందు వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు రెండు నిమిషాల పాటు తెలుగులో అనర్గళంగా మాట్లాడడం మరియు కనీసం 15 పద్యాలు వరుసగా చెప్పడం , పద్య పఠన పోటీలలో పాల్గొని అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి సురేష్ గారు ప్రజా కవి కాళోజి గారి పటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు తెలుగు భాష అనేది ప్రపంచ భాషలో కెల్లా గొప్పనైనదని ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ గా పేరుగాంచిన దని తెలిపారు. ప్రతి విద్యార్థి అమ్మ భాష కమ్మనైన భాష తెలుగును స్పష్టంగా ఉచ్చరించడానికి రాయడానికి నేర్చుకోవాలని తెలిపారు. సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకమును అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంజుల బాయి,బలరాం, మాధవిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణ జయంతి వేడుకలు



వెంకటాపురం సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు ఆనందరావు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషి చిరస్మరణీయమని, మరణానంతరం కూడా వైద్య కళాశాలకు తన శరీరాన్ని అందించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. తదుపరి మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమం, నిజాం వ్యతిరేక పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వంటి ప్రజా పోరాటాల్లో కాళోజి నారాయణరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అప్పటి పాలకులపై ఆయన రాసిన కవిత్వం విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి, ఆనంద్ శ్రీకాంత్, కుమార్, బాబు, కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 సెప్టెంబర్ 2025

# నేషనల్ డిజాస్టర్ లో సెలెక్ట్ అయిన...... కందుల శివ



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:09నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కర్ణాటక లో నిర్వహించిన యువ ఆపదమిత్ర ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ గా, ట్రైనింగ్ ముగించుకొని నేడు తన స్వగ్రామానికి విచ్చేసిన ..కందుల శివకుమార్ కి తన మిత్ర బృందం ఘనంగా శాలువా తో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రావులపాటి రవిశంకర్, బొంగరాల యేసు రాజు, షేక్ ఖదీర్, షేక్ అబ్దుల్ బిన్ సోహెల్, ఎడవెల్లి అనిల్, రాజు, అంజన్ కుమార్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన వెలుగు శంకర్ కు ఘన సన్మానం..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన బొల్లారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వెలుగు శంకర్ ను మంగళవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, దోటి గణేష్, పానుగుండ్లవెంకన్న,కామల్ల రాములు, గుర్రంపోడు గ్రామశాఖ అధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, కొండ్రపల్లి గిరి, మేడి లింగయ్య, కట్ట బోయిన రాంబాబు, గిరి, శ్రీను, అలుగుబెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడం

# ప్రభుత్వం ప్రధాన లక్ష్యం.మంత్రివివేక్



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు టామ్‌కామ్ సంస్థ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చి 18 మంది యువతను జర్మనీ పంపిస్తున్నామని కార్మిక ,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.టెన్త్, ఇంటర్ చదివిన విద్యార్థులకు కూడా శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మంది యువతకు భవిష్యత్తు వెలుగులు నింపడమే తమ సంకల్పమని చెప్పారు.స్కాలర్షిప్ ద్వారా జర్మనీ వెళ్తున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా ఫెయిల్డ్ ప్రాజెక్టు అని మేము పలుమార్లు చెప్పామని అన్నారు.మల్లన్నసాగర్ ఒక పెద్ద కుంభకోణమని, కేటీఆర్ వ్యాఖ్యలు వాస్తవం కాదని స్పష్టం చేశారు.మల్లన్నసాగర్ కు ఎల్లంపల్లి నుంచే నీళ్లు వస్తున్నాయని, కేసీఆర్ ఫార్మ్ హౌస్ కోసమే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ కట్టించారని అన్నారు.కమిషన్ల కోసమే ఈ ప్రాజెక్టులు కట్టబడ్డాయని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి చేసిన భూమి పూజే ఒరిజినల్ ప్రాజెక్టు అని పేర్కొన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేటీఆర్‌కు అసలు అవగాహన లేదని, ఎప్పుడూ ఫారెన్ మ్యాన్‌లా మాట్లాడతారని అన్నారు.పాత ప్రాజెక్టుల ద్వారానే హైదరాబాద్ కు నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు.

# కల్వకుంట్ల కవితను కలిసిన నకిరేకంటి చిరంజీవి



ప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 9)సూర్యాపేట: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను నూతనకల్ మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి చిరంజీవి జాగృతి రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో మంగళవారం బంజారాహిల్స్ లోని జాగృతి రాష్ట్ర కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి పైన తాను రాసిన పాటను కవిత ముందు పాడి వినిపించగా కల్వకుంట్ల కవిత అభినందించినట్లు తెలిపారు.మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించే విషయంలో మద్దతు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో పాముల కృష్ణ, నెమ్మాది రమణ, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మీ పాత్ర ఎక్కడ

బిజెపి సమాధానం చెప్పాలి భువనగిరి సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ సాయుధ రైతాంగ.పోరాటంలో మీ పాత్ర ఎక్కడ ఉందో బిజెపి సమాధానం చెప్పాలని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బి రాఘవులు అన్నారు మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చింది అన్నారు నాడు తెలంగాణలో ప్రాంతంలో దొరలు జాగీర్దారులు పటేల్ పట్వారిలో నైజాం రజాకర్ యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నత పోరాటం అన్నారు ఆనాటి కమ్యూనిస్టుల పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్నారు ఆ చరిత్రను ముందుకు తీసుకెళ్లి అనేకమంది నాటి పోరాట వారసులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఆయన అన్నారు ఈ సమావేశనికి జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ అధ్యక్షత వహించగా మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు బట్టుపల్లి అనురాధ మాటూరు బాల్రాజ్ కల్లూరి మల్లేశం దాసరి పాండు సిరిపంగి స్వామి దయ్యాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ గర్భస్రావాలపై కఠిన చర్యలు - వైద్యులకు డీఎంహెచ్ఓ హెచ్చరిక

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 9 /పాల్వంచ: జిల్లాలో అక్రమ గర్భస్రావాలు మరియు అనవసర సి-సెక్షన్లను నివారించడమే లక్ష్యంగా, పాల్వంచలోని ఐడీవోసీ, డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి అధ్యక్షతన ప్రసూతి గర్భస్రావం (ఎంటీపీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రైవేట్ గైనకాలజిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ గర్భస్రావాలను నిర్వహించకూడదని గైనకాలజిస్టులకు సూచించారు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) చట్టం ప్రకారం మాత్రమే గర్భస్రావాలు నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి లేదా సంస్థపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.జిల్లాలో ఎక్కువగా జరుగుతున్న సిజేరియన్ సెక్షన్లపై (సి-సెక్షన్లు) కూడా డీఎంహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యపరంగా అత్యవసరమైన సందర్భాల్లో మాత్రమే సి-సెక్షన్లు నిర్వహించాలని, వీలైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆమె గైనకాలజిస్టులకు ఆదేశించారు. తద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని ఆమె అన్నారు.రికార్డుల నిర్వహణ తప్పనిసరి గర్భధారణకు ముందు జరిగే నిర్ధారణ పరీక్షల దుర్వినియోగాన్ని నివారించడానికి ఉద్దేశించిన చట్టం కింద ఖచ్చితమైన మరియు తాజా రికార్డులను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను కూడా డాక్టర్ జయలక్ష్మి నొక్కి చెప్పారు. ఈ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో డాక్టర్ స్పందన (ప్రోగ్రామ్ ఆఫీసర్), డాక్టర్ మధువరన్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ తేజశ్రీ, డిప్యూ. డెమో. ఎండీ. ఫైజ్మోహియుద్దీన్ మరియు పలు ప్రైవేట్ ఆసుపత్రుల గైనకాలజిస్టులు పాల్గొన్నారు. తల్లి మరియు పిల్లల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి ఆరోగ్య చట్టాలను అనుసరించడంపై సహకారాన్ని ప్రోత్సహిస్తూ డీఎంహెచ్ఓ సమావేశాన్ని ముగించారు.

# మృతుడికి అంతర్గేలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 09 జీవితం ఒక వింత నాటకం ఒక్కో మనిషిది ఒక్కో గాధ బీహార్ నుంచి వలస వచ్చి సాగిస్తున్న కుటుంబం తన కొడుకు చోటు 27 వివాహం తర్వాత తన భార్య ఎవరితోనో వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు ఈ దుర్ఘటనతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది ఈ క్లిష్ట సమయంలో ఎండిఆర్ ఫౌండేషన్ మానవతా ధర్మం మరువకుండా వారి అంత్యక్రియలను నిర్వహించి అండగా నిలిచింది మనిషి ఎంత కష్టాల్లో ఉన్నా ఆత్మహత్య పరిష్కారం కాదు మనసుకు భారంగా అనిపించినప్పుడు మన దగ్గర వాళ్లతో స్నేహితులతో సమాజంలో అందుబాటులో ఉన్న సహాయ కేంద్రాలతో మాట్లాడాలి మనసు విప్పి చెప్పడం వల్లనే సమస్యలకు మార్గాలు దొరుకుతాయి సదా మీ సేవలో ఎం డి ఆర్ ఫౌండేషన్



# గాంధీ గ్లోబల్ ప్రతిష్టాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ స్వర్ణోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ స్వర్ణోత్సవాల సందర్భంగా మంగళవారం ట్రినిటీ హై స్కూల్ లో చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల గోడ పత్రికను సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి ఆవిష్కరించారు. అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఎల్బీ స్టేడియంలో బాపు బాట, గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు.. స్వదేశీ మేళా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కోటి స్వదేశీ మొక్కల పెంపకం, ఖాదీ ,చేనేత వస్త్ర ప్రదర్శన, గాంధీజీ ఆచార్య వినోబాభావే సాహిత్యం పుస్తక ,చిత్రాల ప్రదర్శన గానుగ ప్రదర్శన యోగా ,మల్కంబ్ ఆటలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి ని మరియు కేంద్ర రాష్ట్ర మంత్రులను గాందేవాదులను పర్యావరణవేత్తలను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు .మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య రాజు సభా అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పలు అంశాలు చర్చించి అక్టోబర్లో, ఎల్బీ స్టేడియం నందు జరిగే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించి , ప్రజలంతా ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ,గాంధీ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి నిర్వహించే కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు..ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వి బి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి, కోశాధికారి డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత ,ఉపాధ్యక్షురాలు బొబ్బిలి సంధ్య , వనం మమత,ఎం నీరజ ,ఝాన్సీ రాణి ,పోలోజు జయశ్రీ, అండాలు, సువర్ణ లక్ష్మి, రమ ,అనుష ,రాధిక తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కాళోజీ జయంతి

తెలంగాణ భాషా దినోత్సవ ఉత్సవాలు...-కాళోజీ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ -%×% ఆధ్వర్యంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 ( ప్రజా గొంతుక):.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతినీ పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవ ఉత్సవాలను అధికారికంగాఘనంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. ఎస్.డి .రాజు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన స్ఫూర్తిని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్ డి.రాజు .మాట్లాడుతూ..హక్కులను అడిగిన ప్రజల మనిషి ఉద్యమం నడిపిన ప్రజావాది పుట్టుక చావులు కాకుండా బతకంతా తెలంగాణకి ఇచ్చిన మహనీయుడు నిజాం ధమననీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలం ఎత్తాడని 1992లో భారత దేశ రెండవ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని అతని సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ లో ఏర్పాటు చేసిన ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం అని నామకరణ చేశారని మరియు కాళోజి నారాయణరావు గురించి ఎన్నో విషయాలు తన ప్రసంగంలో విద్యార్థులకు వివరించాడు . ఈ కార్యక్రమంలోశ్రీదేవి ,జయరాజ్ ,రాఘవేంద్ర, ఆయేషా ,మహేష్ ,భరత్ కుమార్,సుప్రజ ,గోపాల్ ,నరసింహులు, మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్,

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం సెప్టెంబర్ 9,గతంలో గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల రోజురోజుకు పెరుగుతున్న డ్రైనేజీ సమస్య వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గతంలో మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ అనే కార్యక్రమంలో తెలిసి జలమండలి అధికారులతో మాట్లాడి సుమారు 12.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టామని నిధులు మంజూరు చేయించి ఈరోజు స్థానిక ప్రజలతో కలిసి పనులు ప్రారంభించామని చెప్పి శంకుస్థాపన చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే మా సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు.అలాగే డ్రైనేజీ అనంతరం సీసీ రోడ్ నిర్మాణం కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.వారితో సీనియర్ నాయకులు హబీబ్ భాయ్,మైనార్టిటీ అధ్యక్షులు హబీబ్ జానీ,పీటర్ పాల్స్,మాజీ ఏఎంసి డైరెక్టర్ ఐలాపూర్ ఐలేష్,రాంజీ,సామ్రాట్,కృష్ణ,వివేక్,శ్రీనివాస్,రఫీ,జియ్యారి కుమార్,రమేష్,సుంకు స్వామి,రాజు,రఫీ,షఫి తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తున్న వినయ్ మిత్ర బృందం.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/ రిపోర్టర్ నూక రాందాసు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ ఇందిరమ్మ కాలంలో నివాసం ఉంటున్న పోల రమేష్ గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, మూడు రోజుల క్రితం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా రమేష్ కు బ్లడ్ తక్కువగా ఉందని డాక్టర్లు సూచించగా గత మూడు రోజుల నుండి రోజుకు ఒక యూనిట్ బ్లడ్ ఎక్కియడం జరుగుతుందని, మూడు యూనిట్ల బ్లేడ్ దాతల సహాయంతో అందించినట్లు పోల రమేష్ కుటుంబ సభ్యులు తెలిపారు . పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ల సూచన మేరకు బ్లడ్ కావాలని చెప్పగానే మా డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు తెలుపగానే మల్లేష్, కటుకు వినయ్ కుమార్ మిత్ర బృందం ద్వారా మాకు రక్తదానం చేశారని ఇప్పటికి మూడు బాటిల్స్ రక్తం ఎక్కియడం జరిగిందని మాఆపద సమయంలో మమ్మల్ని వారి కుటుంబ సభ్యులుగా భావించి మాకు రక్తదానం చేసి మా ప్రాణాలు నిలబెట్టిన కటుకు వినయ్, మిత్రబృందం గంగ్ర అశోక్,జుల సతీష్, శ్రావణ్ ఈ దాతల సహాయం వెలకట్టలేనిదని , దాతల సహాయం మర్చిపోమని పోల రమేష్ కుటుంబ సభ్యులు కన్నీళ్లతో భావోద్వానికి గురవుతూ కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ నుండి పేషెంట్ బంధువులు బ్లడ్ అవసరం ఉన్నదని వినయ్ కుమార్ కు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగానే తన మిత్ర బృందాన్ని పంపిస్తు రక్తదానం చేసేలా యువకులను ప్రోత్సహిస్తు ఇతరులకు ఆదర్శంగా ఉండే విధంగా రక్తదానం చేస్తున్న కటుకు వినయ్ కుమార్ ను పలువురు అభినందిస్తున్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండల కేంద్రము లోని ఎం.ఆర్.సి.కార్యాలయం లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ను మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ గారు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎం.ఈ. ఓ. మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో కాళోజీ నారాయణరావు పాత్ర గురించి ,అతని రచనలు గురించి క్లుప్తంగా వివరించారు.ఈ రోజు ఎం.ఆర్.సి.కార్యాలయం లో కాళోజీ జయంతి సందర్భంగా ఎం.ఈ. ఓ..మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.సి.సిబ్బంది.అల్లం స్వప్న,మంద అశోక్,నర్మెట్ట యాదగిరి, సిఆర్పి లు ముదురుకోల్ల సంపత్,భూక్యా స్వామి,కందిక శిల్ప, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవ వేడుకలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 09 సెప్టెంబర్ 2025.టి జి ఎం ఎస్ జూనియర్ కాలేజ్ అమీనాబాద్ కాళోజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాష దినోత్సవాన్ని మంగళవారం నాడు అమీనాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ప్రిన్సిపల్ శ్రీమతి చిట్టా జ్యోతి గారు పూలమాలవేసి నివాళులు అర్పించారు అదేవిధంగా ఉపాధ్యాయులంతా పూలు సమర్పించి ఘనంగా నివాళులు అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తెలుగు అధ్యాపకులు సూరిబాబు గారు కాళోజి ఆయన తెలంగాణ భాషకు మరియు తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవ గురించి చాలా విషయాలు వివరాలు విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా తెలుగు ఆచార్యులు నల్లతీగల యాకయ్య గారు కూడా కాలోజీకి సంబంధించిన ఇంకొన్ని విషయాలను ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన, పాటల పోటీలు,కాళోజీ నినాదులు సూక్తుల పై పోటీలు నిర్వహించడం జరిగింది దీనిలో విజేతలుగా వ్యాసరచనలో ప్రథమ స్థానం కురిమిండ్ల అమృత ఎంపీసీ సెకండ్ ఇయర్ , ద్వితీయ స్థానం ఎస్ శ్రీనిత్య పదవ తరగతి ఆర్యభట్ట, చిత్రలేఖన పోటీలలో ప్రథమ స్థానం సిలువేరు కీర్తి రేఖ ఎంపీసీ సెకండ్ ఇయర్, ద్వితీయ బహుమతి కుంట శ్రీజ పదవ తరగతి , నినాదాలు సూక్తుల పోటీలో ప్రథమ బహుమతి మిల్కూరి దివ్యశ్రీ పదవ తరగతి, పాటల పోటీలో మొదటి స్థానం కుంట శ్రీజ పదవ తరగతి, వ్యాసరచనలో ప్రోత్సాహక బహుమతులను అఖిల శ్రీవర్ష గెలుచుకున్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం రాజు,మూడు మౌలాల్ సదాకర్,అర్జున్, మహేందర్, రవి రాజేంద్ర ప్రసాద్,అమీన్షరిఫ్,రాము, మీన కుమారి మేడమ్,పావని మేడమ్,జగదీష్,యాకూబ్, సురేశ్,రమేష్, అశోక్ పాల్గొన్నారు




# పామాయిల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి.

## డివిజన్ కార్యదర్శి. జాజిరి శ్రీనివాస్:




సత్తుపల్లి సెప్టెంబర్ 8,ప్రజా గొంతుక న్యూస్:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి. జాజిరి శ్రీనివాస్ పామాయిల్ కార్మికులు సత్తుపల్లి మండల స్థాయి జనరల్ బాడీ సమావేశం ఆదివారం సిద్ధారం గ్రామంలో రేగుల కొర్రాజులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో పామాయిల్ పంట విస్తారంగా పండుతుంది అన్నారు. ఈ పంట పండించే రైతులకు, ఫ్యాక్టరీ యాజమాన్యాలకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. పామాయిల్ తోటలో పనిచేసే కార్మికులకు మాత్రం నేటికీ గుర్తింపు రాలేదన్నారు. పాలకులు మారిన పామాయిల్ కార్మికుల బ్రతుకులు రోజురోజుకు దిగజారుతున్నాయి. ఈ దేశానికి రైతు వెన్నుముక అన్నమాట ఎంత వాస్తవమో రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర కావాలి అని అడగటం ఎంత న్యాయమో పామాయిల్ తోటలో పనిచేసే కార్మికులకు గుర్తింపు కావాలని అడగటంలో తప్పు లేదన్నారు. గెలలు నరికే కార్మికులు పామాయిల్ చెట్లు ఎక్కే సమయంలో పాములు,జెర్రీలు తేళ్ల కాటుకు అనారోగ్యం పాలవుతున్నారు. మరో ప్రక్క మట్టలు, గెలలకు ఉండే పొదునైన ముళ్ళు కాళ్లు, చేతులు, ఒంటిమీద పడి సెప్టిక్కెయి పనికి దూరంగా ఇంటికే పరిమితం అవుతున్నారని అన్నారు. పామ్ ఆయిల్ గెలలు నరికే కార్మికుల సమస్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం జోక్యం చేసుకొని పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించని ఎడల పామాయిల్ కార్మికులు ఐక్య పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రేగుల కుర్రాజులు, ఉపాధ్యక్షుడు వాసం కిషోర్, సహాయ కార్యదర్శి తడికమళ్ళ అర్జున్, కోశాధికారి తోటకూర రాజు వీరితోపాటు ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ యలగం కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు ఎలగం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: లక్ష్మీనగరంలోని రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సావిత్రి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాష యాసలోని మాధుర్యాన్ని తన అభినవ రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజా కవి, స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తి నింపిన మహనీయులు కాళోజి నారాయణరావు అని విద్యార్థులకు ఆయన గొప్పదనాన్ని వివరించారు. అదేవిధంగా తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సోమవారం కొత్తపల్లి లో నిర్వహించిన ఆశ్రమ పాఠశాలల క్రీడా పోటీలలో పాఠశాల తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పొలాల్లో ప్రాణహాని కలిగిస్తున్న తక్కువ ఎత్తులో ఉన్న కరెంట్ తీగలు

వెంటనే కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని రైతు వినతిశంషాబాద్, సెప్టెంబర్ 09(ప్రజా గొంతుక) హమీదుల్లా నగర్ గ్రామానికి చెందిన రైతు వేంగళ్ళ రాజేష్, తన పొలంలో తక్కువ ఎత్తులో లాగబడ్డ కరెంట్ తీగలు ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాశెట్టి సూడ చౌరస్తా వద్ద ఉన్న తన పొలం మీదుగా విద్యుత్ తీగలు చాలా దగ్గరగా ఉండటంతో చేతికి తగిలే ప్రమాదం ఉందని తెలిపారు.రైతు తెలిపిన వివరాల ప్రకారం, తీగలు సరైన ఎత్తులో లేకపోవడంతో వ్యవసాయ పనులు చేసేటపుడు ప్రాణహాని ప్రమాదం నెలకొంటోంది. అంతేకాక తీగలు దూరం దూరంగా లాగబడటం వలన మరింత ప్రమాదకర పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.రైతు రాజేష్ ఎలక్షికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం సమర్పించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి తీగలను ఎత్తుగా లాగించాలని విజ్ఞప్తి చేశారు. "మా పొలంలో భయపడకుండా వ్యవసాయం చేసుకునే పరిస్థితి రావాలి. వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఆయన కోరారు.





# యలమంచి సీతారామయ్య ట్రస్టు ద్వారా త్రాగునీరు సరఫరా

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత మూడు రోజుల నుంచి మంచినీరు రాక ఇబ్బంది పడుతున్న వర్క్ షాప్ గ్రామంలో ఎలమంచి సీతారామయ్య ట్రస్ట్ ద్వారా యలమంచి శ్రీనుబాబు ఆధ్వర్యంలో మినరల్ వాటర్ సరఫరా చేయబడింది. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ యలమంచి సీతారామయ్య ట్రస్టు ద్వారా తమకు చేతనైనంత సహాయం ప్రజలకు ఎప్పుడు చేస్తూ ఉంటామని మాకు రాజకీయం అనేది అధికారం కోసమో, సంపాదన కోసము కాదని ప్రజలకు సేవ, వారి జీవితాల్లో మార్పులు అనేది తమ కుటుంబం మొదటినుంచి అనుసరిస్తున్న విధానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుత్తిరామకృష్ణ, కట్టమూరు వేణు, సాల్మన్,గుడివాడ శీను, తోకల సమ్మయ్య, చెలికాని పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాగొంతుక ప్రతినిధి (మల్దకల్)సెప్టెంబర్ 9: మల్దకల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి 100 శాతం హాజరు ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు.వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు.వంటశాల ప్రదేశం,వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.స్పెషల్ ఆఫీసర్ ప్రతి 15 రోజులకు పాఠశాల నిర్వహణ తనిఖీ చేసి రిమార్కులు అందిస్తున్నారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. 10వ తరగతి చదువుతున్న అనాధ విద్యార్థినితో ప్రత్యేకంగా మాట్లాడి, హాస్టల్‌లో అన్ని వసతులు, సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొని,కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# నేషనల్ డిజాస్టర్ లో సెలెక్ట్ అయిన...... కందుల శివ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:09 నల్గొండ జిల్లా అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామ వాస్తవ్యులు కందుల శివ కి నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కర్ణాటక లో నిర్వహించిన యువ ఆపదమిత్ర ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్ గా, ట్రైనింగ్ ముగించుకొని నేడు తన స్వగ్రామానికి విచ్చేసిన ..కందుల శివకుమార్ కి తన మిత్ర బృందం ఘనంగా శాలువా తో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రావులపాటి రవిశంకర్, బొంగరాల యేసు రాజు, షేక్ ఖదీర్, షేక్ అబ్దుల్ బిన్ సోహెల్, ఎడవెల్లి అనిల్, రాజు, అంజన్ కుమార్, సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు



# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90% పూర్తి చేశాం

కేసీఆర్ పేరు చెరగనీయడానికే ప్రాజెక్టు నిలిపివేత : కేటీఆర్ విమర్శషాద్ నగర్. ప్రజా గొంతుక జడ్చెర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి క్రీస్తుశకం శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులకు కూడా భూసేకరణ పూర్తయ్యింది. ఆ పనులు పూర్తి చేస్తే కేసీఆర్ పేరు శాశ్వతంగా నిలుస్తుందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి, ప్రాజెక్టును నిలిపివేశాడు. ప్రజల గుండెల్లో కేసీఆర్ జ్ఞాపకాన్ని చెరపాలనే కుట్రతో ఇది చేశాడు" అని తీవ్రంగా విమర్శించారు.కేటీఆర్ వ్యాఖ్యానించారు.పాలమూరు రైతుల కలల ప్రాజెక్టును అడ్డుకోవడం రాష్ట్ర ప్రజలతో ద్రోహం చేసినట్టే. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఒక రూపాయి కూడా ఈ ప్రాజెక్టుకు కేటాయించలేదని బహిర్గతమైంది" అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 సెప్టెంబర్ 2025

# శ్రీనివాసరావు కు నిత్యావసర సరుకులు అందజేసినబొబ్బిళ్ళమురళీ



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల పట్టణానికి చెందిన శ్రీనివాసరావు కు భారత్ సేవ సహకార ఫోరం చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ బి ఎస్ ఎస్ ఎఫ్ అడ్వైజర్ మూర్తి సలహా మేరకు మంగళవారం రోజు భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ల మురళీ చేతుల మీదుగా శ్రీనివాసరావు కు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బసవరాజ్ శ్రీనివాస్ కి మరియు వారి బృందానికి శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆయా శాఖల అధికారుల సహకారం అభినందనీయం కాంగ్రెస్ నాయకులు






విచంద్రారెడ్డిప్రశాంతంగా ముగిసిన గణేష్ నవరాత్రులు ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 09 బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు కృషి చేసిన మున్సిపల్ పోలీస్ విద్యుత్ వైద్య పాత్రికేయ మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా మరియు మున్సిపల్ అధికారులు సిబ్బందికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి చంద్రారెడ్డి మున్సిపల్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మండప ఏర్పాట్ల దగ్గర నుంచి గణపతి నిమజ్జనం కార్యక్రమం వరకు ఆయా శాఖల అధికారులు అందించిన సేవలను కొనియాడారు కాగా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన చివరి రెండు రోజులు నిద్రహారాలు మాని అధికారులు సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించడం ద్వారానే గణేష్ నవరాత్రులు పారిశ్రామిక వాడలో ప్రశాంతంగా ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు సంయమనంతో ఆయా శాఖల అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులను సైతం ఆయన అభినందించారు

# హరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రాపురం సెప్టెంబర్ 9, మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ని మాజీ ప్రోటీన్ చైర్మన్ విభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వి ఆదర్శ్ రెడ్డి, మరియు జైపాల్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ మూడు డివిజన్ల అధ్యక్షుడు పరమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది,



# పెండెం కృష్ణ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న స్వరూపారాణి

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 9) సూర్యాపేట: గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డర్ పెండెం కృష్ణ కుమార్ ఫౌండేషన్ తరపున అందజేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అర్వపల్లి ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భూపతి స్వరూపారాణికి అందజేశారు. సూర్యాపేట పట్టణం లోనిపద్మశాలి భవన్ లో ఇట్టి అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాసూర్యాపేట ఎంఈఓశేషగాని శ్రీనివాస్ గౌడ్ , డీఈఓ ఆఫీస్ సెక్టోరియల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి లో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది అన్నారు. ఉపాధ్యాయుల పాత్రను గుర్తించి అవార్డు అందజేస్తున్న కృష్ణ కుమార్ ఫౌండేషన్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో పెండెం కృష్ణ కుమార్ టి యుటిఎఫ్ అధ్యక్షులు కిషన్ ప్రసాద్, ఉపాధ్యాయులు భూపతి శ్రీనివాస్ గౌడ్, పులుసు అశోక్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు కాళోజి జన్మదినం పురస్కరించుకొని గర్రెపల్లి మోడల్ స్కూల్లో మంగళవారం రోజున విద్యార్థిని, విద్యార్థులు పాటలు, నృత్యాలు, బుర్రకథ, పరమానంద శిష్యులు, తెలంగాణా పదాలు, తెలంగాణ సామెతలు వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య మాట్లాడుతూ, పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అంటూ తన జీవితాన్ని ధారపోసిన ప్రజాకవి కాళోజి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శ్రీలత, స్వప్న, పూర్ణచందర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమం ఘనంగా నిర్వహణ.

ఎంఈఓ వెంకటేశ్వర్లు. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటిక్యాల, మండలవిద్యాశాఖ కార్యాలయం, నందుమండలవిద్యాశాఖఅధికారిసివెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోమండల స్థాయిఉత్తమఉపాధ్యాయులసత్కార, కార్యక్ర మాన్నిమంగళవారంఘనంగా నిర్వహించారు. ఈ, కార్యక్రమానికిసభాధ్యక్షులుగామండలవిద్యాశాఖ అధికారి సి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగాఎర్రవల్లిమండలవిద్యాశాఖఅధికారి జె అమిర్ పాషా, ఆయాగ్రామాలపాఠశాలప్రధానోపాధ్యాయులుపాగుంటున్నఇటిక్యాల, భాస్కర్, చాగాపురం, రెడ్డినాయక్, ఉదండాపురం మండలంలోని వివిధ పాఠశాలలప్రభుత్వ, పాఠశాలల నుండి ప్రతిభ కనబర్చినఉపాధ్యాయులను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయపురస్కారాలు ప్రదానం చేశారు. అలాగే మండలంలోని వివిధఉపాధ్యాయసంఘాలనాయకులుకార్యక్రమ నిర్వహణలోపాల్గొని ఉత్తమఉపాధ్యాయులనుఘనంగాసత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుమాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి, అంకితభావాన్నిప్రశంసిస్తూ, విద్యార్థులభవిష్యత్, నుతీర్చిదిద్దడంలోఉపాధ్యాయులపాత్రఎంతో కీలకమైనదిగా వారు పేర్కొన్నారు. అదేవిధంగా, విద్యారంగంలో మరింత నాణ్యత సాధించేందుకు, ఉపాధ్యాయులుముందుండాలని, అలాగే విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలకుచేరుకుని ఎంఈఓకు మంచి పేరు తీసుకురావాలనివారుపిలుపునిచ్చారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండలవిద్యాశాఖసిబ్బంది, విద్యార్థులువిద్యార్థినులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాషా దినోత్సవం:



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.. ముకుమ్మడి మనుషుల భావవ్యక్తీకరణే మూగబోయిన జీవుల అంతరంగాల అంతిమమేఅలసి సొలసిన మనుషుల అలసట ప్రతిఫలమే మనసు చలించిన పిమ్మట మర్మాల మాటలే నింపైన ప్రేమికుల నిగూఢత్వం భావజాలమే అప్పుడే జన్మించిన అల్లరి పిల్లల ఆటల అభిప్రాయాలు గుండె నిండా నింపిన గొప్పనైన గతుల సంగతులే గరీబుల ఘనమైన కార్యక్రమాల గోసల యాసలే గద్దెనెక్కిన పాలకుల పాశ్చాత్యపు పోకడల ప్రళయమే విలువలతో వనరులను వశపరచుకునే వనమే పసిపిల్లల చక్కని మాటలే తెలంగాణ యాస ఎద్దు యువసము నడుపుతున్న రైతన్నల రాజసమే యాసంగి పంటలకు అల్లిన విత్తనము వరి నారే ఒద్దికైన మనుషుల వర్ణనలా వివరాల రాతలే బోసిపోయిన బ్రతుకుల చిత్రవర్ణ వివరాలే ఎత్తయిన గుట్టల పల్లవి ప్రవచనాలే కృష్ణమ్మ గోదారమ్మ అంచులుగా ఏర్పడిన అరుపులే రాములోరికి రాశులుగా గుమ్మరించే రామాయణం తాత్పర్యమే బాసర వద్దికన బలపం దిద్దించే భావమే అవసరాల ఆదరువు హైదరాబాదు ఆలోచనల ప్రేరేపితమే పాలమూరు బిడ్డల ప్రత్యేక కష్ట ఫలితమే నాకు బట్టలకు ఎదురోడ్డే నైజాం నల్లగొండ గలమే గోంగూర చింతకాయ పచ్చడి పులుపు పచ్చిపులుసే రోట్లో రుద్దుకునే తీరైన కూరగాయల కచ్చా పేచ్చుతనమే ఊరు వాకిట్లో వరదకు సాటైనా వంపుల సోయగమే తీరక పరికరంతో సమాజం తీర్పులని తీయని గానాలేత్రుకోళ్ల పోరడు నోరు తిరగక చెప్పిన మాటలే కళంకితుల హేళనలకు పదునైన కాళోజి కలమే గద్దర్ అన్న గర్జించిన గజ్జల సవ్వడి తంత్రమేగోరేటి వెంకన్న గల్లీల గమ్మత్తైన గోత్రమే అందేశ్రీ అందించిన రాష్ట్ర ప్రజల గీతం సారాంశమేతెలంగాణ తెలుగోడు వర్ణించిన వాక్యాలే!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజా గొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 9 బడుగు బహీనవర్గాలకు ఆపద్భవుడు అన్న అంటే నే నున్న అని ఆపదలో ఆదుకునే మంచి మనసున్న మారాజు పాపన్నపేట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా గారికిఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళు సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లా నీ కోరుకుంటు, సద్దాం హుస్సేన్ ఎంఎ బీఈడీ.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9: మెదక్ జిల్లా. శివంపేట మండలంలో



మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు. వినాయక నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. కళాకారులను నృత్యాలతో , డీజే చప్పులతో, బ్యాండ్ మేళంతో ఊరేగింపు కార్యక్రమాన్ని వైభోగమేతంగా నిర్వహించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. వినాయక నిమర్జనానికి సహకరించిన మున్నూరు కాపు కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు సంఘం సభ్యులు తెలిపారు.




# కాలోజి సేవలు చిరస్మరణీయం డిఆర్ఓ భుజంగరావు

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 9) స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి కాలోజి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని డి ఆర్ ఓ భుజంగరావు అన్నారుకాలోజి జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాలోజి వ్యక్తిత్వం, రచనలు ప్రజాస్వామ్య, నైతిక విలువలకు ప్రతిరూపమని పేర్కొన్న యువత ఆయన ఆలోచనలనుంచి ప్రేరణ పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏవో యూనస్ సంబంధిత అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.



# జిల్లా పోలీస్ కార్యాలయం మెదక్ జిల్లా

జాతీయ కవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతి ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది సెప్టెంబర్ 9)జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొని, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ %-% కాళోజీ గారు తెలంగాణకు కవిత్వం ద్వారా ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మహానుభావులు అని పేర్కొన్నారు. ఆయన రచనలు సామాజిక చైతన్యాన్ని పెంపోందిచేలా, ప్రజా హక్కుల కోసం నడిపించేలా ఉంటాయని గుర్తుచేశారు. ఉద్యమకారుడిగా, కవిగా ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. జిల్లా పోలీసులు తమ విధుల్లో ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా తీసుకుని, కాళోజీ గారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ శ్రీ. ఎస్ మహేందర్ గారు మరియు సైబర్ క్రైమ్ డియస్పి శ్రీ. సుభాష్ చంద్ర బోస్ గారు మరియు ఏఆర్ డియస్పి రంగా నాయక్ గారు మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. ఎస్ సందీప్ రెడ్డి గారు మరియు డీసీర్బ్ ఇన్స్పెక్టర్ శ్రీ. మధు సుధన్ గౌడ్ గారు మరియు ఆర్ఐ లు శ్రీ. రామకృష్ణ గారు, శ్రీ. శైలందర్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గద్వాల పీజీ సెంటర్ కు సైన్స్ కోర్సులను మంజూరు చేయాలి...

.పాలమూరు యూనివర్సిటీ వీసీ గారికి వినతి... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (ప్రజా గొంతుక ): బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య నేడు పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ వీసీ గారిని కలిసి పీజీ సెంటర్ కు సైన్స్ కోర్సులను మంజూరు చేయాలని వినతిపత్రం ను అందజేసిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య.ఈ సంద ర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.. నడిగడ్డలో ఉన్న ఒకే ఒక్క పీజీ సెంటర్ అందులో ఇంతవరకు ఒక సైన్సు కోర్స్ కూడా లేకపోవడం వలన విద్యార్థులకు సైన్స్ కోర్సులు చదవాలని ఆశయం ఉన్న దూర ప్రాంతాలకు వెళ్లలేక చదవలేక పోతున్నారు.కావున తక్షణమే సైన్స్ కోర్సులను అయినటు వంటి ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్సు, బాటని, జువాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్ దాంతోపాటు పొలిటికల్ సైన్స్, ఎమ్మెస్డబ్ల్యూ కోర్సులు కూడా మంజూరు చేయాలని తెలిపారు.అదే విధంగా నిర్మాణం పూర్తయినటువంటి అకాడమిక్ బిల్డింగ్ తక్షణమే ప్రారంభించి క్లాస్లను స్టార్ట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్, శీను తదితరులు ఉన్నారు.



# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి. మల్లూరి,చంద్రశేఖర్.

సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుక న్యూస్:12,వేంసూరు మండల పరిధిలోని, పల్లెవాడ,వెంకటాపురం గ్రామాలలో, పల్లెవాడబిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.జెండావిష్కరణలు.సిఐటియు పోరాట ఫలితమే భీమా సొమ్ము పెంపు.ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగిస్తే సహించం:మల్లూరు చంద్రశేఖర్.బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి.ఈ నెల 12 న ఖమ్మం నగరంలో సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జరగనున్నాయి. వాటి జయప్రదానికి కాంక్షిస్తూ మంగళవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని పల్లెవాడ,వెంకటాపురం గ్రామాలలో పల్లెవాడ ఏరియా సిఐటియు అనుబంధం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో బిసిడబ్ల్యూయు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ సిఐటియు చేస్తున్న పోరాటాల ఫలితమే భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద మరణానికి ఇస్తున్న 6 లక్షల భీమా సొమ్మును10 లక్షలకు సహజమరణ సహాయంకు ఇస్తున్న లక్ష బీమా ను 2 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తుందని సహించం వద్దన్నారు.పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను కార్పొరేట్లకు ఇచ్చి కార్మికులకు ద్రోహం చేస్తే ఐక్య పోరాటాలు చేయాలని సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో: అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ ముత్తయ్య,కాపూరి సుదర్శన్, రేగళ్ళ వీరస్వామి,రామకృష్ణ,సుందరం,కాటయ్య,గోవర్ధన్,మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించిన చిన్నకొండూరు సిపిఎం పార్టీ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు గ్రామంలో వీరనారి వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడుతూ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు త్యాగం తోటి, నిజాం నవాబుని లొంగదీసుకుని వీర తెలంగాణను సాధించుకోవడం పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ తరఫున పది లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగింది.ఆనాడు రజాకారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన ఐలమ్మ కి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులాలు చెరుకు లక్ష్మమ్మ, ఆదిమూలం సందీప్,ఎలక రాజు యాదగిరి,తిగుళ్ల రమేష్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు రమేష్ జంగయ్య కొంతం కృష్ణారెడ్డి మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య కొంతం శ్రీనివాస్ రెడ్డి అవనగంటి భారతమ్మ ఘర్ష భర్తమ్మ మాంద్ర పద్మ ఘర్ష ఆగమ్మ మాంద్ర యాదమ్మ అవనగంటి విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించిన

# కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

# కాలనీలలోపారిశద్ధ్యపనులపరిశీలన



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 09 పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలుకాలనీలలో ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి అమహెూ డాక్టర్ విజయ్ జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ పవన్ రాంకీ సూపర్వైజర్ విజయ్ భాస్కర్ రెడ్డి గార్లతో కలసి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు కాలనీలలో ఇళ్ల మధ్య చెత్త పేరుకు పోకుండా జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోలను చంద్ర సేకరించడానికి ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది చెత్తను ప్లాస్టిక్ కవర్లలో నింపి ఎక్కడపడితే అక్కడ రోడ్ల పక్కన నాలాల పక్కన విసిరేస్తున్నారని అన్నారు ముఖ్యంగా ఇంద్రేశం వెళ్ళే మార్గములో గల పెద్ద వాగు వద్ద చెత్తను అధికంగా పారవేస్తున్నారని అన్నారు మన కాలనీలను మన వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన చేతులలోనే ఉందని మనం నలుగురికి ఆదర్శప్రాయంగా ఉండాలి కానీ ఇబ్బంది కలిగించేలా ఉండకూడదన్నారు చెత్తను రోడ్లపై పారవేయడం వల్ల దోమలు ఈగలు పెరిగి వాటి వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా చెత్తను రోడ్లపై విసిరేయకుండా స్వచ్ఛ ఆటోలోనే వేయాలని కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని ప్రజలందరినీ కోరడం జరిగింది అనంతరం డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో గల వాకింగ్ ట్రాక్ ను కార్పొరేటర్ సందర్శించారు వాకింగ్ ట్రాక్ లో వర్షానికి పేరుకుపోయిన గడ్డి పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో జిహెచ్ఎంసి ఎస్ ఎఫ్ ఏ సాయి ఫోన్ చేసి పిలిపించిన కార్పొరేటర్ వాకింగ్ ట్రాక్ లో పేరుకుపోయిన గడ్డి పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు ఎంటమాలజీ నాగార్జున రెడ్డి ఫోన్లో మాట్లాడిన కార్పొరేటర్ గడ్డిని వెంటనే తొలగింపజేయాలని గడ్డి మందు తాను ఇప్పిస్తానని అన్నారు ఈ సందర్భంగా వాకింగ్ చేయడానికి వచ్చిన కాలనీవాసులతో కాసేపు ముచ్చటించిన కార్పొరేటర్ వారితో కలిసి చాయ్ తాగడం జరిగింది

# నష్ట పరిహారంచెల్లించండి: ఎమ్మెల్యే సునితారెడ్డి

ప్రజా గొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్ 9//కౌడిపల్లి మండలంలోని ముద్రాజ్ పల్లి గ్రామంలో



సోమవారం గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఇల్లు పూర్తిగా ధ్వంసమయ్యింది గ్యాస్ సిలిండర్ పేలుడు ధాటికి ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి పూర్తిగా కాలి భూడిదయ్యాయి,మంగళవారం ఎమ్మెల్యే సునితారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మండల తహసీల్దార్ తో మాట్లాడుతూ బాధితులకు జరిగిన నష్టపరిహారానికి సంబంధించిన రిపోర్టు హెచ్ పీ గ్యాస్ యాజమాన్యానికి సమర్పించినట్లయితే వారికి పరిహారం తొందరగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి త్వరగా బాధితులకు సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు,ప్రమాద సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరమైన విషయమని పేర్కొంటూ బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీహరి. నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్, మాజీ సర్పంచ్ శేఖర్.అమర్ సింగ్.దశాదత్ రాజు.దుర్గారెడ్డి,గంజాయి ప్రవీణ్ కుమార్,రాజిరెడ్డి,ఎల్లయ్య , నవీన్ గుప్తా,సంజీవ్,మాజీ ఉరుట్ల శివ,సత్య గౌడ్,కల్లూరి సంజీవ,లక్ష్మయ్య రామాంజనేయులు,సందీప్,భిక్షపతి.లింగం.తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన అమూల్య శిరీక్ష



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో జరిగిన మండల స్థాయి ఆటల పోటీలలో బ్రిలియంట్ మోడల్ పాఠశాల విద్యార్థినిలు కె.అమూల్య ,ఎం.శిరీక్ష పాల్గొని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీసిరిపురంసత్యనారాయణ ,పాఠశాల ప్రిన్సిపాల్ కె.మౌనిక , పిఈటి ఇ.సాయి దుర్గ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పెద్ద చెరువు కట్ట పనులు నక్ష ప్రకారమే చేపట్టాలి

ఎమ్మెల్యే అండతో కాంట్రాక్టర్ ను కాంగ్రెస్ నేత బెదిరించడం సరికాదు– మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 9



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో హుస్సేన్ పల్లి నుంచి మైలారం పెద్ద చెరువు కట్ట వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అడ్డుకుని, ఎమ్మెల్యే అండదండలతో పనులను తనకు ఇష్టం వచ్చిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీటీ రోడ్డు పనులకు గాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో 2023లో రూ. కోటి 60 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరైనప్పటికీ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుత్తేదారును బెదిరించడం వల్లే ఆయన పనులు ఆపివేశాడని చెప్పారు. అంతేగాక బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన విధంగా కాకుండా బుచ్చిరెడ్డి తన స్వలాభం కోసం తన భూమి దగ్గరికి వచ్చే రోడ్డును చెరువులోకి వంకరగా పోయించాడని తెలిపారు. దాదాపు 200 మీటర్ల పొడవున చెరువు లోపల13 ఫీట్లు వెడల్పుతో రోడ్డు పోయించాడన్నారు. దళితులకు సంబంధించిన గోరీలను కూల్చి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడు. రైతులు యథావిధిగా వెళ్లే బాటలో నుంచి కూడా వారిని వెళ్లనివ్వడం లేదని చెప్పారు. నక్ష ప్రకారమే పెద్ద చెరువు కట్ట పనులు చేపట్టాలని, పనులు ఇష్టారీతిగా చేపట్టడం వల్ల మైలారం గ్రామంలోని దళిత కాలనీ ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం మరియు ఉత్తమ విద్యార్థి అభినందన సభ

ఈరోజు గద్దపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం మరియు 2024-2025 %రాజు% ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు జలగరి ఎట్టయ్య ముదిరాజ్ ( పటాన్చెరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు) గారు విచ్చేసి విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు అదేవిధంగా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించడం మరియు ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమానంతో పాటు విద్యార్థులను సత్కరించారు జరిగింది. యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం నిరంతరం కృషి చేస్తూ లక్ష్యాన్ని సాధించి ఉన్నతమైన స్థానంలో నిలిచి గౌరవం పొందాలని కోరారు.జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు కవిత గారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు యువజన వికాస్ సమితి వారు చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జలగరి ఎట్టయ్య ముదిరాజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కవిత గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి గారు, యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ విజయ్ గౌడ్, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణ గౌడ్, భానుమతి, సత్యనారాయణ, షణ్ము, సంతోష్, స్వామి, అనిల్ కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంహైదరాబాద్ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఫోటో టెక్ %డ% ఎడిట్ పాయింట్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీల్లో హైదరాబాద్లో నిర్వహించబడుతున్న ఈ ఫోటో ట్రేడ్ ఎక్స్పో విజయవంతం కావాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర పిఆర్ఓ చంద్రశేఖర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఎక్స్పోలో దేశవ్యాప్తంగా ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ, టెక్నాలజీకి సంబంధించిన కొత్త పరికరాలు, సాఫ్ట్వేర్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ప్రదర్శించబడతాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం10 సెప్టెంబర్ 2025

# పురుగు మందు పిచికారిలోరైతులుజాగ్రత్తలుతీసుకోవాలి



ప్రజ్వల్ సంస్థ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 9 : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని భగత్ సింగారం గ్రామంలో పురుగు మందుల పిచికారిలో తప్పనిసరిగా పి పి ఈ( వ్యక్తిగత రక్షణ కవచం) లను ధరించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సిఈఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు, మంగళవారం ప్రగతిసింగారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజ్వల్ రైతుత్పత్తిదారుల సంఘం సిఈఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ... రైతులందరూ వివిధ పంటల పై అనేక రకమైనటువంటి పురుగుమందుల పిచికారిలో చేయడం వల్ల శరీర అవశేషాలలో విష ప్రభావాలు లోనై అనారోగ్యానికి బలైతే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరిని దృష్టిలో పెట్టుకొని బి సి ఐ %ఎడిటీ% ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వ్యవసాయ సాగులో వ్యవసాయ కూలీలకు పిచికారి చేయునప్పుడు ఈ పి.పి.ఈ.కిట్లను వినియోగించుకొని పంటలపై పిచికారి చేయాలని సూచించారు. ఈ పి పి ఈ ల ఉపయోగం గురించి వివరిస్తూ విష ప్రభావాలను శరీరం పైన సూక్ష్మ రంధ్రాల ద్వారా ప్రవేశించకుండా ఈ పి పి ఈ కిట్టు ఎంతో గాను దోహదపడతాయని అన్నారు, రైతులు వ్యవసాయ కూలీలు తప్పనిసరిగా ఈ పి పి ఇ లను ధరించి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజ్వల్ రైతు సంఘం ఆధ్వర్యంలో అమలు చేస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ రైతు కూలీలకు ఈ పీ.పీ.ఇ కిట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రజ్వల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో వ్యవసాయ కూలీలు రైతులు బి సి ఐ నియమ నిబంధనలకు లోబడి పని పనిచేస్తూ రసాయనిక ఎరువులను ప్రత్యమ్నాయ ఎరువులు వర్మి కంపోస్ట్,సిటీ కంపోస్టులను సంఘం నుంచి కూడా అందించడం జరుగుతుందని ఈ ఎరువులను వినియోగించుకొని రైతులందరూ నాణ్యమైన పత్తిని సాధించాలని నేరుగా మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి అమ్మకాలు జరగాలని రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ కుమారస్వామి, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎం.ఐ .ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్, టెక్నికల్ ఆఫీసర్ ఎండి సాదిక్ పాషా ,పంచాయతీ కార్యదర్శి కిరణ్ పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి ,రజిత, గోపాల్ .మరియు వివిధ గ్రామాల లీడ్ ఫార్మర్స్ మరియు వ్యవసాయ కూలీలు మరియు సిబ్బంది గౌస్, సునీల్ ప్రశాంత్, తిరుపతి, భానుమతి, అనిప తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కట్ట పనులు నక్ష ప్రకారమే చేపట్టాలి



– ఎమ్మెల్యే అండతో కాంట్రాక్టర్ ను కాంగ్రెస్ నేత బెదిరించడం సరికాదు– మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 9 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో హుస్సేన్ పల్లి నుంచి మైలారం పెద్ద చెరువు కట్ట వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అడ్డుకుని, ఎమ్మెల్యే అండదండలతో పనులను తనకు ఇష్టం వచ్చిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీటీ రోడ్డు పనులకు గాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో 2023లో రూ. కోటి 60 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరైనప్పటికీ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుత్తేదారును బెదిరించడం వల్లే ఆయన పనులు ఆపివేశాడని చెప్పారు. అంతేగాక బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన విధంగా కాకుండా బుచ్చిరెడ్డి తన స్వలాభం కోసం తన భూమి దగ్గరికి వచ్చే రోడ్డును చెరువులోకి వంకరగా పోయించాడని తెలిపారు. దాదాపు 200 మీటర్ల పొడవున చెరువు లోపల13 ఫీట్లు వెడల్పుతో రోడ్డు పోయించాడన్నారు. దళితులకు సంబంధించిన గోలీలను కూల్చి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడు. రైతులు యథావిధిగా వెళ్లే బాటలో నుంచి కూడా వారిని వెళ్లనివ్వడం లేదని చెప్పారు. నక్ష ప్రకారమే పెద్ద చెరువు కట్ట పనులు చేపట్టాలని, పనులు ఇష్టారీతిగా చేపట్టడం వల్ల మైలారం గ్రామంలోని దళిత కాలనీ ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి.సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా,పల్లా రాజేశ్వర్ రెడ్డి.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:09:: మద్దూరు న్యూస్::మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం నాడు, జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మద్దూరు ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో మీ ప్రార్థనలతో, దాక్టర్ల యొక్క కృషితో ఇప్పుడు పలు కార్యక్రమాలకు హాజరవుతూ, ప్రజలకు సేవకార్యక్రమాలు చెయ్యడం జరుగుతుందంటు, వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. జనగామ నియోజకవర్గంలో ఆరోగ్య విషయపరంగా ప్రభుత్వ ఆసుపత్రికి, లేదా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎస్ఓసిలు నిరుపేదలకు చేరేవిధంగా చేస్తున్నామన్నారు, మరియు నియోజకవర్గ ప్రజల కోసం నీలిమ హాస్పిటల్ లో ఉచిత వైద్యాన్ని అందిస్తున్నాం, అందిస్తూనే ఉంటామని, వారు సభ ముఖంగా తెలియజేశారు. రైతులకు యూరియా కొరత సమస్య గుర్చి, ఆదేవిధంగా కొన్ని గ్రామాలలో రోడ్ల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడానని, ప్రజలకు విద్య వైద్య పరంగా ఏ సమస్య ఉన్న ఆ సమస్యను నా వద్దకు చేరవేయాలని, కచ్చితంగా నేను ముందుంటానన్నారు, భవిష్యత్తులో జనగామను ఆరోగ్య జనగామగా చూడాలని అన్నారు. ఏది ఏమైనా ఎంత ఖర్చయినా నియోజకవర్గ ప్రజలను ఆరోగ్యంగా కాపాడుకోవడం నా బాధ్యత, విధిగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుమలత మల్లేశం, మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, దూళిమిట్ట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద యాదగిరి, వల్లంపట్ల ఎంపీటీసీ గూళ్ల సత్యకళ ఆనందం, తాజా మాజీ సర్పంచ్ పోరం అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్, మాజీ సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి, గాగిళ్ళాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, బి.ఆర్.ఎస్.వి మండల అధ్యక్షుడు పోతుగంటి రవీందర్ గౌడ్, మేక మల్లేశం, సుజిత్, మరియు మద్దూరు మండల ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు



# గొర్రెలకాపరులుపారుడు వ్యాధిఉచితనివారణకార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోండి.

పశు వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా,గొర్రెలుమరియుమేకలలోఉచితముగాపారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంఆగస్టు29.2025 నుండి సెప్టెంబర్ 15.2025వరకుకొనసాగుతుందనీగొర్రెలకాపరులకు ఆర్థికంగాతీవ్రనష్టం వాటిల్లే వ్యాధులలోఈ వ్యాధికీలకమైనదనీ(మర్చిల్లి)అనే వైరస్ ద్వారా సంభవించే ఈ వ్యాధి అనతికాలంలోనేగొర్రెలుమేకలుమందలోని అన్ని జీవాలకువేగంగావ్యాపిస్తుందనీగొర్రెలకంటేమేకలలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ,మరియు,మరణాలరేటుకూడాఎక్కువగా ఉంటుందనీఇటికాల పశు వైద్యాధికారినిడాక్టర్,భువనేశ్వరిగొర్రెలకాపరులకు తెలియజేశారు. ఈ వ్యాధి సంభవించిన జీవాలు అధిక జ్వరము (105-107ఎఫ్)మరియు ఆకలి మందగించి, కళ్ళ నుండినీరుకారుతూ,ముక్కు నుండి స్రావాలు మరియుతీవ్రమైనవిరోచనాలుఉండిడిహైడ్రేషన్, ఐక్య చిక్కి శ్వాస కోస ఇబ్బంది,దగ్గు లక్షణాలు కనిపించి చనిపోతాయ నీ డాక్టర్ భువనేశ్వరి గొర్రెలకాపరులకుతెలియజేశారు. కొన్నిసార్లు అరుదుగా గర్భస్రావం సంభవిస్తుందనీ నోటిలో చిగుర్లు ఎరుపెక్కిపుండ్లు కూడాఏర్పడతాయనీఈ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి వైద్యం అందించాలనీ కావున గొర్రెల కాపరులు వ్యాధిరాకుండాముందస్తుగానేటీకాలువేయించి జీవాలనుసంరక్షించుకొనగలరనీఆమెతెలియజేశారు. మంగళవారంకోదండపురం మరియు ధర్మవరం గ్రామాలలోని6760జీవాలకు టీకాలు వేయడం జరిగిందనీఆమెమీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ వినయ్,దేవన్న,భాస్కర్ శ్రీరాములుగోపాలమిత్రలుతదితరులుపాల్గొన్నారు.

# పోలీసు శాఖ వారికి కిఘనసన్మానం







జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక న్యూస్ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని జగిత్యాల పోలీస్ శాఖ వారికి గణేష్ ఉత్సవ సమితి మరియు విశ్వహిందూ పరిషత్ నాయకుల సన్మానంగణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో రెండు రోజుల పాటు జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించిన పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి %ఎ% విశ్వహిందూ పరిషత్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కి , డిఎస్పి రఘు చందర్ ని మరియు పట్టణం సి ఐ కరుణాకర్ కి , పట్టణ ఎస్ ఐ కుమారస్వామి, రాజుకిరణ్, సుప్రియ, మల్లేశం కు సన్మానం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి బోయిని పద్మాకర్ అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్ కార్యదర్శి పరంధం ,వి హెచ్ పి జిల్లా కోశాధికారి రాములు, వి హెచ్ పి జిల్లా సహ కార్యదర్శి సంతోష్ , భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ ఉత్సవ సమితి సభ్యులు లింగంపేట శ్రీనివాస్, యాంకర్ సుధాకర్రా రా గూర్ కిషోర్ సింగ్, అరవ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏసీఎంఓ





.పదవ తరగతి సంవత్సరీక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ట్రైబల్ డిపార్ట్మెంట్ కమిషనర్ ఆదేశాల అనుసారంగా ఏసి ఎంఓ అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల రికార్డులను పరిశీలించారు.పాఠశాల మరియు హాస్టల్ పరిసర ప్రాంతాలను,డైనింగ్ హాల్,కిచెన్ రూమ్ పరిశీలించారు. తర్వాత పదవ తరగతి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి సంవత్సరీక పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలను కూడా విద్యార్థుల చేత చేయించి వారిలో ఉన్న నైపుణ్యతను తెలుసుకున్నారు.పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేసి మంచి ఫలితాలు రాబట్టాలని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. హాస్టల్ మరియు పాఠశాల ప్రాంగణం మొత్తము చాలా బాగుందని మెచ్చుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప,పాఠశాల ఉపాధ్యాయ బృందం,హాస్టల్ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# హిందూ ఉత్సవ వేదికపై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

## అనుచిత వాఖ్యాలు సరి అయినవి కావు



మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేశం , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రావుల అనిల్ , పట్టణ ఎన్ ఎస్ యు ఐ%×% అధ్యక్షులు వెంకట సాయి మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి వేదిక పైన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దివాకర్ రావు ఆసందర్భంగా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అసలైన హిందుత్వ భావాలు కలిగిన వ్యక్తి అన్ని మతాలు కావాలనుకున్న వ్యక్తి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అని అయోధ్య రామ మందిరం నిర్మాణం అప్పుడు ప్రతి సంవత్సరము ఉగాది రోజున కొన్ని వేల మందికి అన్నదానాలు చేస్తూ నిత్య హెూమాలు చేస్తూ లోక కళ్యాణం కోసం పాటుపడే వ్యక్తి ప్రేమ్ సాగర్ రావు అని.హిందుత్వం కోసం మీరేం చేశారని?? 20 సంవత్సరాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని ?? మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుని అనే ముందు మీరు ఎన్ని పార్టీలు మారారో ఆలోచించుకోండి అని వారు అనడం జరిగింది.ప్రేమ్ సాగర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు విజిత్ రావు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబర్దార్ అని మంచిర్యాలకి గుండాయిజం గంజాయి మొదలు పెట్టింది విజిత రావు అని అన్నారు. బీసీలకు సంచితస్థానం ప్రేమ్ సాగర్ రావు గారు కల్పిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులుగా, పట్టణాధ్యక్షుడుగా , బ్లాక్ అద్యక్షులుగా, యూత్ అధ్యక్షులుగా, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా బిసి బిడ్డల్ని మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు ప్రోత్సహిస్తున్నారని బీసీలకు మీరేం చేశారు అనిహిందూ ఉత్సవ సమితి వేదిక పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని ప్రజలను రెచ్చగొట్టడానికి ఒక అశాంతి వాతావరణం కలగజేయాలని ప్రేమ్ సాగర్ రావు ని బదనం చేయాలని ఒక విఫల ప్రయత్నం చేశారని , ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల లో లేకున్నా కూడా అధికారులతో నాయకులతో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కానీ, వరద సమయంలో కానీ రైతుల కష్టాల్లో గాని అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అసహనంతో ఇలాంటి వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టే ధోరణి తో మతకలహాలకు దారితీసే విధంగా మాట్లాడడం సరికాదని , నిమజ్జనం సమయంలో అల్లర్లు సహజమని కానీ ప్రేమ్ సాగర్ రావు చేయబట్టి అల్లరి అవుతున్నాయి అన్న మాట తగదని గత 10 సంవత్సరల నుంచి ఎన్ని గొడవలు చూడండి అని, ఆరోజు ఆ సందర్భంలో తూముల నరేష్ సహితంగా ఆలోచించి మైకు లాక్కోవడం వల్ల ఎలాంటి గొడవలు కాలేదని లేకుంటే ప్రేమ్ సాగర్ రావు అభిమానుల ఆగ్రహానికి బాదులయ్యేవారని , ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ ఎవరైనా అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఊరుకునేది లేదని హెచ్చరించినారు



# ప్రజా ఆరోగ్యం రాష్ట్ర పై ప్రభుత్వం దృష్టి సారించాలి

ప్రతి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపులు వెంటనే నిర్వహించాలి ప్రజా గొంతుక సెప్టెంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో గ్రామీణ ప్రజలు తల్లడిల్లి పోతున్నారని ప్రజలు విషజ్వరాల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సౌకర్యం లేక అప్పులు చేసి పట్టణలాలో వేల రూపాయలు ఖర్చు చేసి చికిత్స చేయించు కుంటున్నారని ప్రభుత్వం వెంటనే ప్రతి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించి ప్రజలకు మోరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.అన్ని గ్రామాల్లో దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.కరెంట్ లేని వలస ఆదివాసి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి దోమల బారిన పడకుండా దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో దోమల నివారణ మందు పిచికారి చేయించాలని శానిటేషన్ పనులు చెపట్టాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పోడియం వెంకటేశ్వర్లు,నిమ్మల మధు,మాలోతు రావూజా,పాయం అమల,కుంజా రాంమూర్తి,గొగ్గల ఆదినారాయణ, కొండ్రు రాఘవయ్య,వర్సా శ్రీరాములు,బైరు ప్రసాద్,గోపాగాని లక్ష్మీనరసయ్య,మంచాల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

## పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షునికి మాతృ వియోగం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ మాతృమూర్తి మృతి చెందగా వారి పార్థివ దేహానికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి మనోధైర్యాన్ని నింపారు. ఈ సమాచారాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలియజేయడం జరిగిందని, వారు రెండు మూడు రోజులలో పరామర్శించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ,నల్లగోని బాలకిషన్, జంగిటివిద్యనాథ్, గుర్రపు బాలరాజు, చెరుకూరి శీను, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి, నల్ల మహేందర్, దసరాపు నరేష్, బొట్టు గణేష్, బాబు ,నర్సిరెడ్డి, శివరాములు పాల్గొన్నారు.

# జోధ్ పూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు



ప్రజా గొంతుక జనగాం, సెప్టెంబర్ 09:-జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈనెల 11,12,13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు మీడియాకు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్(ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన","జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు,ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారని వారు వివరించారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు,జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని,ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారనిచెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల సమస్య తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య లతో పాటు 32 మంది ప్రతినిధులు ఈనెల 9 వ తేదీ రాత్రి బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

# ఎస్టీ హెూదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా !



ప్రజా గొంతుక హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 9 న్యూస్ లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపుమేరకు ఈరోజు హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ గోండు కు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు, ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదేననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు.

# 108 సేవలు భేష్:



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో 108 సేవలు ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయి. ఆలింపురం గ్రామ శివారులో లారీ అశోక్ లేలాండ్ ట్రాలీ ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన వారిని సకాలంలో జనగామ దవాఖానకు తరలించి వారి ప్రాణాలను కాపాడారు. కాల్ చేసిన నిమిషాల వ్యవధిలో ని ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను రక్షిస్తున్నారు. 108 సేవలు మండలంలో సంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చాయి. నిమిషాల వ్యవధిలో స్పందిస్తున్న 108 సేవలు అమోఘమని ప్రజలు అనుకుంటున్నారు.

## ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలంటూ

# తహసిల్దార్‌కు వినతి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల ప్రెస్ క్లబ్‌కు శాశ్వత స్థలం కేటాయించాలని తహసిల్దార్ దిరాజ్‌కుమార్‌ను కోరుతూ ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పని సుదర్శన్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్‌ను కలిసి ఈ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ మండల కేంద్రంలో సొంత భవనం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేయడం, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం మా ప్రధాన బాధ్యత. ఈ బాధ్యతను నిర్వర్తించడంలో వంతెనలా పనిచేస్తున్నాము. 2022లో అధికారికంగా రిజిస్టర్ అయిన ప్రెస్ క్లబ్ ప్రస్తుతం అద్దె భవనంలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది. కానీ సొంత భవనం లేకపోవడం వలన శాశ్వత కార్యాచరణలో ఆటంకాలు ఎదురవుతున్నాయి అని వివరించారు. అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి అవసరమైన సహకారాన్ని అందించడానికి, ప్రెస్ క్లబ్ స్థిరంగా, సమర్థవంతంగా ముందుకు సాగడానికి సొంత భవనం అత్యవసరం అని పేర్కొన్నారు. ఇందుకోసం మండల కేంద్రమైన ఓదెలలో ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకు శంకర్, ప్రధాన కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి, సలహాదారు ఇరుకుల్ల వీరేశం, రాచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 50 వేలకు లడ్డూను దక్కించుకూన బూసి దానమ్మ భగవంతుదంపతులు



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధిబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ ఫేస్ 2 నందు గత 13 సంవత్సరాలుగా భీమ్ ఆధ్వర్యంలో సైరా యూత్ అసోసియేషన్ వారి సహకారంతో ఎంతో వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ దాన గళ్ళఅనిత యాదగిరి మాజీడిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగినది. కొండ శ్రీనివాస్ వాక్యత గా నిర్వహించిన లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగినది. పెద్ద లడ్డును దేవేందర్ నగర్ ఫేస్ టు సీనియర్ నాయకులు బూసి దానమ్మ భగవంతు దంపతులు 51 వేలకు లడ్డు వేలంపాటలో పాల్గొని దక్కించుకోవడం జరిగినది. గొప్ప విషయం ఏమిటంటే వేలంపాటలో దక్కించుకున్న పెద్ద లడ్డును బూసి దానమ్మ భగవంతు దంపతులు దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీవాసులకు పంచిపెట్టడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సల్ల నరసింహ, కొండ శ్రీనివాస్, శేఖర్, మంచినీళ్ల శ్రీనివాస్, వెంకటేష్, హరిబాబు ,కుమారస్వామి యూత్ అధ్యక్షులు శంకర్ ,ప్రధాన కార్యదర్శి శివ అలాగే సైరా యూత్ అసోసియేషన్ సభ్యులు భాను ,నరేష్ ,విఠ్లేష్, ఉదయ్ ,సందీప్ ,వరుణ్ ,కార్తీక్ ,నాని, సోనీ తదితరులు పాల్గొన్నారు

# జననాయకుడు శ్రీ గాలి సంపత్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ రూరల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని దుబాయ్ బిల్డింగ్ ఎదురుగా ప్రధాన రహదారిపై గత నెల రోజుల నుండి అనాథగా మారిన మంజీరా పైప్ లైన్ లీకేజ్ నీరు,పైన ఆరోజు ప్రచురించిన కథనం. అది నేటికీ ముగింపు పలికినది. ఈ సమస్య పరిష్కారం కొరకు పలుమార్లు జలమండలి అధికారులను కలిసి విన్నపించడం జరిగినది. అట్టి సమస్య కాలయాపన కాకుండా త్వరగా పూర్తి చేయుట కొరకు జలమండలి అధికారి అయిన శ్రీ సతీష్ (అసిస్టెంట్ ఇంజనీర్) ఏఈ. బిజెపి నాయకులు అయినా శ్రీ గాలి సంపత్ యాదవ్ చొరవతో ఇట్టి సమస్యను పరిష్కరించినందుకు ఏఈ గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది